
మీ జీవితంలో అత్యంత నమ్మ దగని విషయం మీ సొంత మన స్సు. ఒక క్షణం అది ఒకదాన్ని ఇ ష్టపడుతుంది, మరో క్షణం ఇంకో దాన్ని ఇష్టపడుతుంది.అందుకే, మీ మనస్సు అటు ఇటు తిరుగు తూ ఉంటుంది; దానిని మీరు న మ్మలేరు. ఈ విషయం మీకు అర్థ మైతే, మీరు నవ్వుతారు, చిరున వ్వు చిందిస్తారు.ఏం పర్వాలేదు: నా సొంత మనస్సే నా అదుపు లో లేనప్పుడు, ఇంకొకరి మన స్సును నేను ఎందుకు నియంత్రిం చాలి? కదా?

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



ప్రజా దీవెన

www.prajadeevena.com

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 354 | సోమవారం | 26 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

తమ్ముడిహెూట్టిపై తుదినిర్ణయం నేడే

నేడు తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల భేటీ



ముంబైలో ఉదయం11 గంటలకు సమావేశం..

బ్యారేజీ ఎత్తు, భూసేకరణపై చర్చించనున్న రేవంత్, ఫడణవీస్

ఆదివారం రాత్రే ముంబైకి బయలుదేరి వెళ్లిన రేవంత్‌రెడ్డి

152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించాలని పట్టుదలగా ఉన్న సీఎం

అందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించాలని కృతనిశ్చయం

భేటీలో పాల్గొననున్న ఇరు రాష్ట్రాల సాగునీటిశాఖల మంత్రులు



ప్రజా దీవెన, హైదరాబాద్ : ప్రాణహిత–చేవెళ్ల నీటిపారుదల పథకానికి గుండెకాయలాంటి తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ం152 మీటర్ల ఎత్తులో ఈ బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుకూల నిర్ణయం రాబట్టేందుకు నేడు ఆ రాష్ట్ర

మిగతా 2 లో



మన్ కీ బాత్ మహోన్నతమైనది

యువతకు సరైన ప్రోత్సాహం లభిస్తే అసాధారణ విజయాలు
చిరుధాన్యాల సాగుతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు
మేఘాలయ ఖండూలి గ్రామ మహిళల కృషి ప్రస్తావన
ఫైబర్ ఆప్టిక్స్ పితామహుడు నరీందర్ సింగ్ కపానీకి నివాళి
మహర్షి వాల్మీకి బోధనలు నేటికీ ఆదర్శం
దీపావళి వేళ స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించండి
మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోడీ

04

ప్రభుత్వ ఒత్తిడిని కొలీజియం ప్రతిఘటించాలి

కేంద్ర ప్రభుత్వానికి మాజీ సీజేఐ చంద్రచూడ్ తలొగ్గారు

కొలీజియం భేటీకి ముందే జడ్జిల పేర్లపై ముందస్తు ఆమోదం కోరారు

ప్రభుత్వంతో సంప్రదింపులకు, ముందస్తు ఆమోదానికి మధ్య తేడాను గుర్తించాలి

న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించాలంటే..
ప్రభుత్వ ఒత్తిడిని కొలీజియం ప్రతిఘటించాలి
'విత్‌అవుట్ ఫియర్ ఆర్ ఫేవర్' పుస్తకంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌కే కౌల్ వ్యాఖ్యలు
ప్రశ్నార్థకంగా న్యాయవ్యవస్థ స్వతంత్రత!: కాంగ్రెస్



04

పదిరోజుల్లో దుమ్ముగూడెం పనులు

1.5 లక్షల ఇసుక బస్తాలతో తాత్కాలికంగా మీటరు మేర..

ఉమ్మడి ఖమ్మం, సూర్యాపేట జిల్లాలప్రజల దాహార్తి తీర్చేందుకే..

ఒక టీఎంసీ నీటి నిల్వ పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం



02



ప్రణాళికా బద్ధంగా ప్రజలను కాపాడుతాం

ఎల్‌నినోతో కఠినమైన కరువు

సీఈసీ జ్ఞానేష్ రాజీనామా చేసే వరకు పోరాటం

నవంబరు 1న ఢిల్లీలో 20 లక్షల మందితో భారీ నిరసన

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

02

ఎల్‌నినో.. ప్రకృతి విపత్తు కారణంగా వచ్చింది కఠినమైన కరువని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా, శక్తియుక్తులతో ఎదుర్కొని ప్రజలను కాపాడుతుందన్నారు.

రాష్ట్రాన్ని రాహుల్‌కు రాసిచ్చారు

రేవంత్ పాలనలో వరుస స్కామ్‌లు

యథేచ్ఛగా దోచుకుంటున్న కాంగ్రెస్ గద్దలు

ముఖ్యమంత్రి తమ్ముడి కంపెనీకి భూపందేరం

రేవంత్‌రెడ్డి పాలనలో హైదరాబాద్ బర్బాద్

మోకా ఇచ్చిన ప్రజలకు ధోకా చేస్తున్న కాంగ్రెస్

బీజేపీ డబుల్ ఇంజిన్ అంటే జుమ్లా-హమ్లా

రెండేండ్లలో కేసీఆర్ సీఎం కావడం పక్కా

జిబ్రాన్ షరీఫ్ చేరిక కార్యక్రమంలో కేటీఆర్

కేసీఆర్ పాలనలో తెరిపినపడ్డ తెలంగాణను కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రులు లూటీలో పోటీపడుతూ తెర్లుచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలోని రాహుల్‌గాంధీ తెలంగాణను ఏటీఎంలా మార్చుకున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి ఏటీఎం కార్డులా వ్యవహరిస్తున్నారని, ఇద్దరూ కలిసి అడ్డగోలుగా దోపిడీ చేస్తూ తెలంగాణ సంపదను కొల్లగొడుతున్నారని ధ్వజమెత్తారు.



03

బంగాళాఖాతంలో బలమైన వాయుగుండం

ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

28న పలు జిల్లాల్లో భారీ వర్షాలు



02

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం ఆదివారం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారింది. మధ్యాహ్నానికి తూర్పు ఆగ్నేయంగా విశాఖకు 870 కిలోమీటర్లు, కాకినాడకు 960 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 1,060 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. సోమవారం ఉదయానికి నైరుతి దిశలో పయనించే క్రమంలో తుఫాన్‌గా మారనుంది. దీనికి 'ఆర్నబ్' అని పేరు పెట్టారు.

తమ్మిడిహెట్టిపై తుదినిర్ణయం నేడే



మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో సమావేశం అవుతున్నారు. ముంబైలోని సహ్యాద్రి గెస్ట్‌హౌస్‌లో ఉదయం 11గంటలకు ఇద్దరు సీఎంలు సమావేశమవుతారు. ఈ సమావేశం కోసం రేవంత్‌రెడ్డి ఆదివారం రాత్రే ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఈ భేటీలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులతోపాటు మహారాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, అధికారులు కూడా పాల్గొంటారు. బ్యారేజీ నిర్మాణం, ఎత్తు, భూ సేకరణ తదితర కీలక అంశాలపై సమావేశంలో చర్చిస్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కనపెట్టిన ఈ ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లో పూర్తిచేసి తీరాలని సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలగా ఉన్నారు. 2023లో సీఎంగా అధికారం చేపట్టినప్పటి నుంచే ఆయన దీనిపై దృష్టిపెట్టారు.

తుమ్మిడిహెట్టి కోసం పట్టువదలక ప్రయత్నాలు

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో తుమ్మిడిహెట్టి బ్యారేజీ కీలకమైనది. గతంలో ఒప్పందాల దశలోనే ఆగిపోయిన ఈ ప్రాజెక్టును సాకారం చేసేందుకు సీఎం రేవంత్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. 2016 ఆగస్టు 23న అప్పటి తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్రతో కుదుర్చుకున్న ఒప్పందంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నీటి మట్టాన్ని ం148 మీటర్లకు పరిమితం చేసింది. ఆ తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని ముందుకు తెచ్చి తుమ్మిడిహెట్టిని పక్కనపెట్టింది. దీంతో ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలకు ఆశించిన స్థాయిలో సాగు, తాగునీరు అందలేదు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ం152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచారు. గత ఏప్రిల్ 9న నిర్వహించిన సమీక్షలో బ్యారేజీ నిర్మాణ కార్యాచరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో వెంటనే సంప్రదింపులు ప్రారంభించాలని కోరారు. మే 6న బ్యారేజీపై చర్చలకు సమయమివ్వాలని మహారాష్ట్ర సీఎంకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. మే 26న ఫడణవీస్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయంపై



స్వయంగా లేఖ రాశారు. మహారాష్ట్రతో ఉన్న పెండింగ్ అంశాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని జూన్ 11న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కూడా లేఖ రాశారు. ఆ లేఖను ప్రధాని కార్యాలయం కేంద్ర జల్‌శక్తి శాఖకు పంపింది. ఆగస్టు 5న సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌లు ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు. ం148 మీటర్ల ఎత్తు వద్ద గ్రావిటీ ద్వారా ఆశించిన స్థాయిలో నీటిని తరలించడం సాధ్యంకాదని, ం150 నుంచి ం152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ద్వారా నీటిని తరలించి విద్యుత్ వ్యయాన్ని తగ్గించవచ్చని తెలిపారు. దీంతో కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని, అనంతరం రెండు రాష్ట్రాల నీటి పారుదల శాఖల మంత్రులతో భేటీ ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1న కేంద్ర జలసంఘం చైర్మన్ అధ్యక్షతన అంతర్‌రాష్ట్ర సమావేశం నిర్వహించి తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్‌రాష్ట్ర అంశాలపై చర్చించారు. సీడబ్ల్యూపీఆర్ఎస్ పుణె నిర్వహించిన బ్యాక్ వాటర్ అధ్యయనాలను తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరు 3న మహారాష్ట్ర జల వనరుల శాఖకు పంపించింది. ం148 నుంచి ం152 మీటర్ల వరకు వివిధ నీటి మట్టాల్లో ముంపు ప్రభావాన్ని చూపించే కాంటూర్ మ్యాపులను అందజేసింది. ఈ నేపథ్యంలో నేడు జరగనున్న సీఎంల సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ప్రణాళికా బద్ధంగా ప్రజలను కాపాడుతాం

పక్కా ప్రణాళికతో ప్రజలను కాపాడతాం
సీఈసీ జ్ఞానేష్ రాజీనామా చేసే వరకు పోరాటం
నవంబరు 1న ఢిల్లీలో 20 లక్షల మందితో భారీ నిరసన : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ప్రజా దీవెన, చుంచుపల్లి : ఎల్‌నినో.. ప్రకృతి విపత్తు కారణంగా వచ్చింది కఠినమైన కరువని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా, శక్తియుక్తులతో ఎదుర్కొని ప్రజలను కాపాడుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని తన క్యాంప్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పొంగులేటి మాట్లాడారు. గడిచిన రెండేళ్లలో దేశంలోనే అత్యధికంగా పంటలు తెలంగాణలోనే పండాయన్నారు. ప్రస్తుతం ఈ ఏడాది మొదటి పంట పూర్తయిందని.. రెండో పంటకు ఎల్‌నినో ప్రభావంతో నీటి కరువు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అందువల్ల ఈ ఏడాది రెండో పంట వేయొద్దని రైతులను కోరారు. సాగు చేస్తున్న పంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం శీతాకాలంలో ఉన్నా వేసవి మాదిరిగా ఎండలు విజృంభిస్తున్నాయని, భూగర్భ జలమట్టాల శాతం తగ్గిందని.. విద్యుత్ వినియోగం పెరిగిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన వాటా విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, ఇకనైనా ప్రతీ రూపాయి తప్పకుండా ఇవ్వాలని పొంగులేటి డిమాండ్ చేశారు. కాగా 'సర్'లో సుమారు 13 కోట్ల ఓట్లను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నవంబరు 1న ఢిల్లీలో 20 లక్షలమందితో జరిగే నిరసన, ధర్నా కార్యక్రమానికి రాష్ట్రం నుంచి 20వేల మంది కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. సీఈసీ తక్షణమే రాజీనామా చేయాలని, ఆయనను కఠినంగా శిక్షించాలని, తొలగించిన 13 కోట్ల ఓట్లను తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలన్న ప్రధాన డిమాండ్లతో ఢిల్లీకి బయలు దేరుతున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకు ఇంకా 12 రోజులే మిగిలి ఉన్నందు వల్ల కాంగ్రెస్ కుటుంబ సభ్యులు గ్రాడ్యుయేట్‌ల వద్దకు వెళ్లి ఓటు నమోదు చేయాలని కోరారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ప్రతినిధి వేగి వెంకటేష్, అశ్వారావుపేట, ఇల్లెందు, భద్రాచలం, పినపాక ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పదిరోజుల్లో దుమ్ముగూడెం పనులు

1.5 లక్షల ఇసుక బస్తాలతో తాత్కాలికంగా మీటరు మేర..
ఉమ్మడి ఖమ్మం, సూర్యాపేట జిల్లాల ప్రజల దాహార్తి తీర్చేందుకే..
పెంపుతో ఒక టీఎంసీ నీటి నిల్వ
పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం

కొత్తగూడెం, అక్టోబరు 25 : ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందన్న హెచ్చరికల మధ్య భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం పది అడుగుల లోపుకే పడిపోయింది. గత మూడేళ్లతో పోలిస్తే 4 నెలల ముందే గోదావరి నీటిమట్టం తగ్గిపోయినట్లు తెలుస్తోంది. భవిష్యత్తు అవసరాల కోసం గోదావరిలో నీటిని నిల్వ చేసి తాగునీటి అవసరాలకు వినియోగించుకునేలా ప్రణాళిక సిద్ధం చేసిన సర్కారు.. అశ్వాపురం మండలంలోని సీతారామ ప్రాజెక్టు సమీపాన బ్రిటిష్ కాలం నాటి దుమ్ముగూడెం ఆనకట్ట ఎత్తు పెంచి నీటిని నిల్వ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద 0.8 టీఎంసీ ల నీరు ఉంది. సుమారు 1.50 లక్షల ఇసుక బస్తాలతో ఐదు లేయర్లు వేసి ఆనకట్ట ఎత్తు తాత్కాలికంగా ఒక మీటరు పెంచి.. ఒక టీఎంసీ నీటిని అదనంగా నిల్వ చేసుకోవచ్చు. తద్వారా 4 నెలలు మిషన్ భగీరథ ద్వారా ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాలకు తాగునీరందించడానికి ప్రణాళిక సిద్ధం చేయగా, ఇప్పటికే ఒక లేయర్ ఇసుక బస్తాలు వేశారు. ప్రతి రోజూ 10 వేల ఇసుక బస్తాలతో 4 లేయర్లు పేర్చడంతో వచ్చే 10 రోజుల్లో తాత్కాలికంగా ఆనకట్ట ఎత్తు పెంచుతారు. ఈ పనులను ఆదివారం పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. అవసరమైతే కూలీలను పెంచి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రోహిణి కార్తె కంటే వంద రెట్లు వేడి

ఎల్‌నినో వల్ల రోహిణి కార్తె కంటే వంద రెట్లు వేడి ఎక్కువగా ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద పనులను పరిశీలించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. 2,3 నెలల్లో దీని ప్రభావం మరింత తీవ్రమవుతుందని, సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే కోట్ల మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. రాష్ట్రంలో 25 శాతం లోటు వర్షపాతం వల్ల చెరువులు, నదులు, వాగులు, నీటి ప్రవాహాలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు పరిమిత స్థాయికి చేరుకుంటే, భూగర్భ జలాలు 10 అడుగుల లోతుకు పడిపోయాయన్నారు. రబీ సీజన్ భీకరంగా ఉంటుందన్న తుమ్మల.. చరిత్రలోని లేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. కనుక, గోదావరి జలాలను నిల్వ చేసేందుకు దుమ్ముగూడెం ఆనకట్ట ఎత్తు పెంచాలని నిర్ణయించామన్నారు. సమ్మక్క-సారక్క బ్యారేజీ వద్ద కూడా వీలైనంత మేరకు నీటి నిల్వలుంచాలని తెలిపామన్నారు. వ్యవసాయ విద్యుత్ పంపిణీ చేయడంతోపాటు పంటల కొనుగోలు, రైతు భరోసా తదితర కార్యక్రమాలతో అన్నదాతలకు అండగా నిలుస్తామన్నారు. కరువు పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై అఖిలపక్ష భేటీ నిర్వహించి, అవసరమైన సహకారం కోసం కేంద్రాన్ని సంప్రదిస్తామన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కాంట్రవర్సీ కామెంట్స్

పాట్నా సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు
మోడీపై తీవ్ర విమర్శలు.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలపైనా ధ్వజం
ఖర్గే రాజకీయ మర్యాదల హద్దులు దాటారన్న అమిత్ షా
మోడీపై వ్యక్తిగత కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదంటూ కౌంటర్



పాట్నా: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బిహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ వివాదానికి దారితీశాయి. డాక్టర్ శ్రీకృష్ణ సింగ్ 139వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఖర్గే ప్రసంగిస్తుం డగా, సభలోని ఓ వ్యక్తి ప్రధాని మోడీ ఎక్కడికీ వెళ్లరనే అర్థం వచ్చేలా వ్యాఖ్యానించగా.. వెంటనే ఆగ్రహంతో స్పందించిన ఖర్గే.. మోడీనే కాదు ఆయన తండ్రి కూడా వెళ్లిపోతారనే అర్థం వచ్చేలా వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తామని ఇచ్చిన హామీని ఖర్గే ప్రశ్నించారు. బీజేపీ. ఆర్ఎస్ఎస్ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు సామా జిక సమానత్వానికి విరుద్ధమని ఆరోపించారు. ఇంట రానితనం కొనసాగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో చేరడాన్ని కూడా ఖర్గే విమర్శించారు. శుద్ధీకరణ ఘటనను ప్రస్తావిస్తూ కులవివక్షపై ప్రశ్నలు ఉత్తరాఖండ్లోని హల్ద్వానీలో జరిగినట్లు పేర్కొంటున్న లేవనెత్తారు. కాగా, ఖర్గే వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఖర్గే తన వ్యాఖ్యలతో రాజకీయ మర్యాదల హద్దులు దాటారని విమర్శించారు. మోడీతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నేతలు గతంలోనూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ప్రధాని దివంగత తల్లిపై చేసిన వ్యాఖ్యలు, మోడీని మృత్యు వ్యాపారిగా అభివర్ణిం చడం, ఆయన సాధారణ నేపథ్యాన్ని కించపరిచేలా చాయ్ వాలా అని సంబోధించడం వంటి గత ఘటనలను ప్రస్తావించారు. గత 12 ఏళ్లుగా వరుస ఎన్నికల పరా జయాలతో కాంగ్రెస్ అసహనానికి గురవుతోందని అమిత్ షా విమర్శించారు. జిల్లే వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయ వైఖరిని ప్రతిబింబిస్తున్నాయని ఆరోపించారు.

అంతా మీదే

ఓటు హక్కును, దేశాన్ని రక్షించుకుందాం
1న రామ్ లీలా మైదాన్‌కు భారీగా తరలిరండి
దేశ ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు
ఈ నెల 30న మాక్ పార్లమెంటు, సీఈసీ అభిశంసన

న్యూఢిల్లీ : ఓటు హక్కుపై జరుగుతున్న దాడిని ఊరికే చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. 'ఓటూ మీదే.. పోరాటమూ మీదే' అంటూ... రాజ్యాంగాన్ని, ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కదలి రావాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజా తీర్పును కాల రాసే కుట్రలు జరుగుతున్నాయని ఆదివారం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "మన ఓట్లను హరిస్తున్నారు... దీన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ మౌనంగా సహించేది లేదు... ఓటర్ల జాబితాల నుంచి పేర్లను తొలగించారు. నిబంధనలను నీరుగార్చారు. ప్రశ్నించిన వారిపై లాఠీలతో విరుచుకుపడ్డారు. ఇప్పుడు దేశమే దీనికి సమాధానం చెబుతుంది. నవంబరు 1న దిల్లీకి తరలిరండి... 'ఓటును కాపాడుకుందాం-దేశాన్ని రక్షించుకుందాం' పేరిట చేపట్టే జన్ మార్చ్, భారీ బహిరంగ సభలో పాల్గొనండి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలనే తపన ఉన్న విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, వ్యాపారులు... ఇలా ప్రతీ ఒక్కరూ కదలి రావాలి. ఓటూ మీదే... పోరాటమూ మీదే..." అంటూ 'ఎక్స్' వేదికగా రాహుల్ వెల్లడించారు. మరోవైపు "న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగే ఈ కార్యక్రమానికి అత్యంత ఉత్సాహంగా ప్రచారం కల్పిస్తూ, విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్న బీజేపీ, దాని మిత్రపక్షాలకు హృదయపూర్వక ధన్యవాదాలు... రాబోయే ఏడు రోజులపాటు ఇదే దీక్షాదక్షతలను కొనసాగించండి" అని ఎద్దేవా చేశారు. నవంబరు 1న 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల వార్షికోత్సవం ఉన్నందున ఆ రోజు సభ నిర్వహిస్తే సిక్కుల మనోభావాలు దెబ్బతింటాయని బీజేపీ పేర్కొన్న నేపథ్యంలో రాహుల్ ఇలా స్పందించారు. కాగా ఢిల్లీ చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ కూడా నవంబరు 1న సభ నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తోంది. పండుగ సీజన్ వ్యాపారం దెబ్బతింటుందని, నవంబరు 10వ తేదీ వరకు సభ వాయిదా వేయాలని రాహుల్‌గాంధీని కోరింది. అలాగే ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా కూడా నవంబరు 1న సభ నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తోంది. కాగా ఇండియా కూటమి నేతలు ఈ నెల 30న ఢిల్లీలోని అశోకా హోటల్‌లో మాక్ పార్లమెంట్ నిర్వహించి సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై మాక్ అభిశంసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు.

'సర్' సాఫ్ట్‌వేర్ వివరాలివ్వలేం

ఆర్టీఐ చట్టం ప్రకారం.. వాణిజ్య రహస్యాలు, మేధోహక్కుల కింద వాటికి మినహాయింపు ఉంది
ఆర్టీఐ కింద తెలంగాణకు చెందిన సామాజిక కార్యకర్త అడిగిన ప్రశ్నకు ఈసీ సమాధానం

న్యూఢిల్లీ : ఇప్పటికే పలు వివాదాలకు కేంద్రబిందువుగా మారిన 'ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్)' ప్రక్రియకు సంబంధించి కొత్తగా మరో వివాదం తెరపైకి వచ్చింది. 'సర్' నిర్వహణలో భాగంగా ఓటరు జాబితాలో తప్పులు, లోపాలను గుర్తించడానికి వినియోగించిన సాఫ్ట్‌వేర్, దాని వెర్షన్ (లేదా) యాప్ (లేదా) ఏఐ ప్లాట్‌ఫామ్ పేరేమిటి? అనే వివరాలు ఇవ్వడానికి భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) నిరాకరించింది. ఈ వివరాలు కోరుతూ.. తెలంగాణలోని కరీంనగర్‌కు చెందిన ఎంఏ ముజీబ్ అయూబ్ అనే సామాజిక కార్యకర్త సమాచారహక్కు చట్టం కింద దరఖాస్తు దాఖలు చేశారు. ఓటర్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాల్లో లోపాలు, తప్పులను సదరు సాఫ్ట్‌వేర్/ఏఐ ప్లాట్‌ఫామ్‌లు గుర్తించి దిద్దుబాట్లు, తొలగింపులు చేయాలని ఆటోమేటిగ్గా సూచిస్తాయా? ఈ ప్రక్రియలో ఏ దశలోనైనా ఏఐ, మెషీన్ లెర్నింగ్, ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్, ఆటోమేటిక్ డెసిషన్ సపోర్ట్ టూల్స్ వినియోగిస్తున్నారా? నిజమైన ఓటర్లను తొలగించకుండా ఉండడానికి తీసుకున్న రక్షణ చర్యలేమిటి? ఎవరైనా ఒక ఓటరు రికార్డులో తప్పులున్నట్టు సాఫ్ట్‌వేర్ చూపిస్తే.. దాన్ని సమీక్షించే/ఆమోదించే అధికారి ఎవరు? తదితర వివరాలను అయూబ్ కోరారు. దీంట్లో మొదటి ప్రశ్నకు సమాధానంగా.. ఆ సమాచారమతా వాణిజ్య రహస్యాలు, మేధోహక్కులకు సంబంధించిందని, వాటికి సమాచార హక్కు చట్టం నుంచి మినహాయింపు ఉందని ఈసీఐ పేర్కొంది. అయితే, ఈ ప్రక్రియ కోసం కొత్తగా ఏ సాఫ్ట్‌వేర్‌నూ అభివృద్ధి చేయలేదని మాత్రం పేర్కొంది. దిద్దుబాట్లు, తొలగింపులకు సంబంధించి సాఫ్ట్‌వేరే ఆటోమేటిగ్గా సూచనలు ఇస్తుందా? నిజమైన ఓటర్లకు సంబంధించి అవి తప్పుడు సూచనలు చేయకుండా ఉండడానికి తీసుకున్న జాగ్రత్తలేమిటనే ప్రశ్నకు.. అది ఆర్టీఐ చట్టం కింద 'సమాచారం' అనే నిర్వచనం పరిధిలోకి రాదని, 'వివరణ' కిందకు వస్తుందని బదులిచ్చింది. సాఫ్ట్‌వేర్ ఎత్తిచూపిన తప్పులు, లోపాలను ఎవరు సమీక్షించి, నిర్ణయంతీసుకుంటారనే ప్రశ్నకు ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 8(1)(జి) ప్రకారం సమాధానం చెప్పకర్లేదంది. ఒకరి గురించి ఇచ్చిన సమాచారం వల్ల వారి భద్రతకు ప్రమాదం ఏర్పడే ముప్పు ఉండే సందర్భాల్లో ఈ సెక్షన్ కింద సమాచారాన్ని ఇవ్వరు. అయితే, ఓటర్ల పేర్లను జాబితాలో ఉంచాలా లేక తీసేయాలా అనే నిర్ణయాన్ని ఈఆర్‌వోలే తీసుకుంటారని వివరించింది.

ఆర్థిక మోసగాడి అరెస్ట్

మ్యాట్రిమోనీ సైట్‌లో పరిచయంతో రూ.1.18 కోట్ల కుచ్చుటోపీ

బాధితురాలు నిలదీస్తే.. పరువు తీస్తానని బ్లాక్‌మెయిల్

గతంలో అతడిపై హత్య, గంజాయి కేసులు

ప్రజా దీవెన, హైదరాబాద్ : మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒంటరి మహిళతో పరిచయం పెంచుకుని.. పెళ్లి చేసుకుంటానని నమ్మించడంతోపాటు శారీరక సంబంధం ఏర్పరుచుకుని విడతల వారీగా రూ. 1.18 కోట్లు స్వాహా చేసిన ఘరానా మోసగాడిని మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి, ఆదివారం రిమాండ్‌పై తరలించారు. మేడిపల్లి – పీర్జాదిగూడ ప్రాంత మహిళ (41)తో కమ్మ మ్యాట్రిమోనీ సైట్‌లో 2024లో పరిచయం పెంచుకున్న కోనేటి ప్రదీప్ (41).. తనకు తల్లిదండ్రుల్లేరని, అనివార్య కారణాలతో తనకు విడాకులయ్యాయని నమ్మించి.. క్రమంగా శారీరక సంబంధం పెట్టుకున్నాడు. తన పెళ్లి జరుగుతుందన్న నమ్మకంతో బాధితురాలు అతడు అడిగినప్పుడల్లా డబ్బులిస్తూ వచ్చింది. అలా గత రెండున్నరేళ్లలో రూ. 1.18 కోట్లు తీసుకున్న సదరు వ్యక్తి.. ఆమె పెళ్లి ప్రస్తావన తెచ్చినప్పుడల్లా దాటవేశాడు. కొద్ది రోజుల క్రితం ప్రదీప్‌ను నిలదీసిన బాధితురాలు.. తన డబ్బు తనకివ్వాలని ఒత్తిడి చేయడంతో తనతో ఆమె సన్నిహితంగా ఉన్న ఫొటోలు చూపాడు. తనకు మరో రూ. 4 లక్షలు ఇవ్వాలని, లేకుంటే ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసి పరువు తీస్తానని ప్రదీప్ బెదిరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన మేడిపల్లి పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌పై తరలించాడు. ఈ కేసు దర్యాప్తు క్రమంలో మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లోనే ఒక హత్య, గోల్కొండ, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి (ఎన్‌డీపీఎస) కేసులున్నాయని పోలీసులు గుర్తించారు.

చిన్నారి పెళ్లికూతురు కోసం..

17ఏళ్ల బాలికను పెళ్లి చేసుకునేందుకు సౌదీ నుంచి వచ్చిన అరబ్‌షేక్

పోలీసులకు సమాచారమిచ్చిన అంగన్‌వాడీ టీచర్

బాల్యవివాహాన్ని అడ్డుకుని బాలికను రక్షించిన పోలీసులు..

రాజేంద్రనగర్ జోన్‌లో ఘటన.. పోలీసులకు 50 లక్షలు లంచమిచ్చిషేక్ సౌదీకి పారిపోయినట్టుగా ఆరోపణ.. ఆలస్యంగా వెలుగులోకి..

ప్రజా దీవెన, హైదరాబాద్ : మైనారిటీ తీరని బాలికను పెళ్లి చేసుకోవడానికి సౌదీ అరేబియా నుంచి వచ్చిన ఒక షేక్.. అంగన్వాడీ టీచర్ అప్రమత్తతతో పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. అయితే.. అతడు కోటీశ్వరుడు కావడంతో పోలీసులకు భారీగా లంచమిచ్చి కేసు నుంచి తప్పించుకుని తన దేశానికి పారిపోయినట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజేంద్రనగర్ జోన్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన సిటీ కమిషనరేట్ పరిధిలో తీవ్ర సంచలనం సృష్టించింది. కొంతమంది దళారులు డబ్బు కక్కుర్తితో నగరంలోని పలు ప్రాంతాల బాలికలకు అరబ్, దుబాయ్ షేక్‌లతో గుట్టుగా పెళ్లి జరిపిస్తున్నారు. షేక్‌లు భారీగా ఇచ్చే డబ్బులో కొంత మేర బాలికల తల్లిదండ్రులకు కొంత డబ్బు ముట్టజెప్పి.. మిగతాదంతా (రూ.లక్షల్లో) తమ జేబులో వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అక్టోబరు 2న.. సౌదీ నుంచి 42 ఏళ్ల అరబ్‌షేక్ నగరానికి వచ్చాడు. రాజేంద్రగర్ జోన్ పరిధిలో ఓ ప్రాంతంలో దళారుల సహకారంతో 17 ఏళ్ల బాలికను పెళ్లి చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లూ చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రులు సైతం ఒప్పుకొని.. అర్ధరాత్రి వేళ పెళ్లి జరిపించడానికి అన్నీ సిద్ధం చేశారు. ఈ వ్యవహారం గురించి విశ్వసనీయ సమాచారం అందుకున్న ఒక అంగన్‌వాడీ టీచర్.. పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పెళ్లి జరుగుతున్న ప్రాంతానికి వచ్చి బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు. బాలిక తల్లిదండ్రులను, దళారులను, అరబ్ షేక్‌ను స్టేషన్‌కు తరలించారు. అంగన్వాడీ టీచర్ ఫిర్యాదు మేరకు అక్టోబరు3న (అర్ధరాత్రి 12.15 గంటలకు) కేసు నమోదు చేశారు. బాల్యవివాహం కావడం, పైగా సౌదీ నుంచి వచ్చి నిఖా పేరుతో బాలికను అక్రమ రవాణా చేస్తున్నట్లు కేసు నమోదయ్యే అవకాశం ఉండటంతో.. నిందితుడు (అరబ్ షేక్) అప్రమత్తం అయ్యాడు. అతణ్ని వదిలిపెట్టడానికి పోలీసులు కోటి రూపాయల వరకు డిమాండ్ చేసినట్లు తెలిసింది. బేరసారాల అనంతరం మరుసటి రోజు ఉదయం అతడు వారికి కొంత డబ్బు ముట్టజెప్పి, నోటీసు తీసుకొని ఉన్నపళంగా ఫ్లైట్ ఎక్కి సౌదీకి చెక్కేసినట్లు తెలుస్తోంది. అతణ్ని వదిలేయడంలో సుమారు రూ.అరకోటి వరకూ డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటన జరిగిన 20 రోజుల తర్వాత విషయం వెలుగులోకి రావడంతో పోలీస్ ఉన్నతాధికారులు అంతర్గత విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. బాల్య వివాహాన్ని అడ్డుకొని, బాలికను రక్షించి సఖి సెంటర్‌కు తరలించిన పోలీసులు.. ఆ విషయాన్ని బహిర్గతం చేయకుండా, ఎలాంటి మీడియా ప్రకటనా విడుదల చేయకుండా రహస్యంగా ఉంచడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

బంగాళాఖాతంలో బలమైన వాయుగుండం

ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

28న పలు జిల్లాల్లో భారీ వర్షాలు



ప్రజా దీవెన, హైదరాబాద్ : ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం ఆదివారం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారింది. మధ్యాహ్నానికి తూర్పు ఆగ్నేయంగా విశాఖకు 870 కిలోమీటర్లు, కాకినాడకు 960 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 1,060 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. సోమవారం ఉదయానికి నైరుతి దిశలో పయనించే క్రమంలో తుఫాన్‌గా మారనుంది. దీనికి 'ఆర్నబ్' అని పేరు పెట్టారు. ఈనెల 27న ఉదయానికిపశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ప్రవేశించే సమయానికి తీవ్ర తుఫాన్‌గా, సాయంత్రానికి అతి తీవ్ర తుఫానుగా బలపడనున్నది. 28వ తేదీ ఉదయం విశాఖపట్నం–మచిలీపట్నం మధ్య తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఈనెల 28 నుంచితెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు.. వరంగల్, హన్మకొండ, సూర్యాపేట, నల్గొండ, భూపాలపల్లి, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వానలు పడతాయని.. హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. తుఫాను ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు 14 – 16 డిగ్రీలకు పడిపోవచ్చని వెల్లడించారు. మరోవైపు ఆర్నబ్ తుఫాను కోస్తాంధ్ర జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపించనుంది.

రాష్ట్రాన్ని రాహుల్‌కు రాసిచ్చారు

రాష్ట్రాన్ని రాహుల్‌కు ఏటీఎంగా మార్చిన రేవంత్.. కాంగ్రెస్‌లో లూటీ పోటీ

యథేచ్ఛగా దోచుకుంటున్న కాంగ్రెస్ గద్దలు

ముఖ్యమంత్రి తమ్ముడి కంపెనీకి భూపందేరం

రేవంత్‌రెడ్డి పాలనలో హైదరాబాద్ బర్బాద్

మోకా ఇచ్చిన ప్రజలకు ధోకా చేస్తున్న కాంగ్రెస్

బీజేపీ డబుల్ ఇంజిన్ అంటే జుమ్లా-హమ్లా

రెండేండ్లలో కేసీఆర్ సీఎం కావడం పక్కా

జిబ్రాన్ షరీఫ్ చేరిక కార్యక్రమంలో కేటీఆర్



ప్రజా దీవెన, హైదరాబాద్ : కేసీఆర్ పాలనలో తెరిపినపడ్డ తెలంగాణను కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రులు లూటీలో పోటీపడుతూ తెర్లుచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలోని రాహుల్‌గాంధీ తెలంగాణను ఏటీఎంలా మార్చుకున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి ఏటీఎం కార్డులా వ్యవహరిస్తున్నారని, ఇద్దరూ కలిసి అడ్డగోలుగా దోపిడీ చేస్తూ తెలంగాణ సంపదను కొల్లగొడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసా ఇస్తే మూడేండ్లుగా ఆ పార్టీ ధోకా చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ గడ్డపై నిలబడి 420 హామీలిచ్చిన రాహుల్‌గాంధీ పత్తాలేకుండా పోయారని దెప్పిపొడిచారు. దేశమంతా తిరుగుతున్న ఆయన కోసం నాడు అశోక్‌నగర్‌లో చాయ్ తాగించిన యువకులు ఎదురుచూస్తున్నారని, జాబ్ క్యాలెండర్ అమలు చేయని ఆయనకు ముఖం చెల్లదంలేదని చురకలంటించారు. రేవంత్ ప్రభుత్వం పంపుతున్న సొమ్ములు తీసుకుంటూ రాహుల్ మౌనంగా ఉంటున్నారని మండిపడ్డారు. ఖైరతాబాద్‌కు చెందిన మైనారిటీ యువనేత జిబ్రాన్ షరీఫ్ ఆదివారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్‌లో చేరగా ఆయనకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలు, ఎన్నికల హామీల ఎగవేత, కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక విధానాలపై వివరించారు. పింఛన్లను రెట్టింపు చేస్తామని, యువతులకు స్కూటీలు ఇస్తామని, రైతులకు ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని హామీలు గుప్పించిన కాంగ్రెస్, ఆచరణలో దారుణంగా విఫలమైందని విమర్శించారు. హామీల అమలు.. వరుస స్కామ్‌ల గురించి ప్రశ్నిస్తే రేవంత్‌రెడ్డి తిట్లు..అక్రమ కేసులతో బెదిరింపులకు దిగుతున్నాడని దుయ్యబట్టారు. ఆయనపెట్టే కేసులకు భయపడేది లేదని, బరాబర్ గల్లాపట్టి అడుగుతామని స్పష్టంచేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే సత్తా బీజేపీకి లేదు

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే సత్తా బీజేపీకి లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధాన ప్రతిక్షంగా ప్రజాసమస్యలపై కొట్లాడుతున్నది బీఆర్ఎస్సేనని స్పష్టంచేశారు. కరువుతో ప్రజలు అల్లాడుతుంటే రేవంత్‌రెడ్డి చిల్లరగా మాట్లాడి బీఆర్ఎస్‌పై నెపంనెట్టి తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. నీళ్లు, కరెంట్ ఉన్నా ఇవ్వడం చేతగాకే పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కన్నెపల్లికి వెళ్లి నీళ్లను చూపిస్తే కేసీఆర్‌కు పేరొస్తుందనే ఎత్తకుండా ప్రజలను ఇబ్బందుల పాలుచేస్తున్నారని విమర్శించారు. నీళ్లు ఎత్తవచ్చని చెప్పిన పాపానికి రిటైర్డ్ ఇంజినీర్‌కు బెల్ట్‌ట్రీట్‌మెంట్ ఇస్తానని బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు.

బీజేపీవి విభజన రాజకీయాలు

ఓవైపు అభివృద్ధిని విస్మరించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తుంటే, మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటున్నదని కేటీఆర్ మండిపడ్డారు. 'డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఒకటి హమ్లా..మరొకటి జుమ్లా' అని దెప్పిపొడిచారు. పాలకుల వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ లాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం..అరెస్ట్‌లతో భయపెట్టడం లాంటి ధోరణి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ప్రతీకార రాజకీయాలు చేయలేదని గుర్తుచేశారు. ప్రజాసమస్యలపై పోరాడుతూ తెలంగాణ ప్రయోజనాలను కాపాడే శక్తిగా బీఆర్ఎస్ నిలుస్తుందని స్పష్టంచేశారు. బీజేపీ మతతత్వ రాజకీయాలను ఎదుర్కొనే దమ్ము దేశంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు లేదని స్పష్టంచేశారు. ఇతర పార్టీలే బీజేపీకి ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు.

స్కామ్‌లపై మౌనమెందుకు రేవంత్?

రాష్ట్రంలో వరుసగా వెలుగుచూస్తున్న కుంభకోణాలపై సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వహించడం శోచనీయమని కేటీఆర్ వాపోయారు. ప్రశ్నించిన ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై ఎదురుదాడికి దిగి తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. 'ఫోర్త్‌సిటీలో సీఎం రేవంత్ సోదరుడికి సుమారు రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కేవలం రూ.7 కోట్లకే కేటాయింపు.. అమెరికాలోని మరో తమ్ముడికి చెందిన కంపెనీతో రూ.1000 కోట్ల అగ్రిమెంట్.. ఆయన కూతురు..సతీమణిపై వస్తున్న ఆరోపణలపై స్పందించి రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. ఆధారాలు చూపినా మౌనం వహించడంలోని ఆంతర్యమేందని ప్రశ్నించారు.

మైనారిటీ డిక్లరేషన్ ఏమైంది?

మైనారిటీల సంక్షేమం కోసం హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. బడ్జెట్‌లో ఏటా రూ. 4,000 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి ధోఖా చేసిందని దుయ్యబట్టారు. మూడేండ్లలో ఎన్నికోట్లు కేటాయించారు? ఎన్ని నిధులు ఖర్చు చేశారో? చెప్పాలని ప్రశ్నించారు. మహాలక్ష్మి కింద ఇస్తానన్న స్కూటీలు, నెలకు రూ.2,500 ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మైనార్టీలను మోసం చేసిన సర్కార్‌కు తగిన బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టంచేశారు.

జిబ్రాన్ షరీఫ్ చేరికతో మరింత బలం

ఇప్పటికే నగరంలో బలంగా ఉన్న బీఆర్ఎస్‌కు మైనారిటీ యువనేత జిబ్రాన్ షరీఫ్ చేరికతో మరింత బలంపెరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఆయన గులాబీ పార్టీలోకి రావడం శుభసూచకమని వ్యాఖ్యానించారు. జిబ్రాన్ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు మహమూద్ అలీ, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐరోపాలో మంటలు!

ఆందోళనలతో అట్టుడుకుతున్న పలు దేశాలు

ప్రభుత్వాల విధానాలపై ప్రజల ఆగ్రహం

విద్యా రంగ తదితర సమస్యలపై నిరసనలు

పారిస్, అక్టోబరు 25: పలు సమస్యలపై ప్రజల ఆందోళనలతో యూరప్ దేశాలు అట్టుడుకుతున్నాయి. పారిస్, టిరానా నుంచి మాడ్రిడ్, రోమ్, లిస్బాన్ నగరాల వరకూ అన్ని చోట్లా ఆయా దేశాల్లోని ప్రభుత్వ విధానాలపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. లక్షలాదిగా ప్రజలు ఆందోళనల్లో పాల్గొంటున్నారు. పెరుగుతున్న జీవన వ్యయాలు, గృహ సంక్షోభం, ప్రభుత్వ విధానాలు, విద్యా రంగ సమస్యలు, ఇతర సామాజిక సమస్యలకు వ్యతిరేకంగా గళమెత్తుతున్నారు. కొన్ని చోట్ల హింసాత్మకపరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారులు, పోలీసులకు ఘర్షణలు చెలరేగుతుండడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు, నిరసనకారులను నియంత్రించేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించడంతో పాటు వందలాది మందిని అదుపులోకి తీసుకున్నారు.



ఫ్రాన్స్‌లో వెయ్యి మంది అరెస్టు

పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు వ్యతిరేకంగా, విద్యా రంగంలో సంస్కరణలు డిమాండ్ చేస్తూ ఫ్రాన్స్‌లో గత కొద్ది రోజులుగా ఆందోళనలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. పోలీసులు దాదాపు వెయ్యి మంది ఆందోళనకారులను అరెస్టు చేశారు. శనివారం దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనల్లో 4 లక్షల మందికి పైగా పాల్గొన్నారని, పారిస్‌లో 1.1 లక్షల మంది నిరసనలు చేపట్టారని ఫ్రాన్స్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. అయితే దేశవ్యాప్తంగా 8 లక్షల మందికి పైగా ఆందోళనల్లో పాల్గొన్నారని సీజీటీ యూనియన్ పేర్కొంది. పారిస్‌తో పాటు లియాన్, లిల్లే, మౌంట్‌పెల్లియర్, నాంటెస్ తదితర నగరాల్లో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. నల్లచొక్కాలు ధరించిన తీవ్రవాదులు హింసకు పాల్పడుతున్నారని ఆ దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి లారెంట్ నెనెజ్ ఆరోపించారు. చాలా వరకు ఆందోళనలు శాంతియుతంగా జరుగుతున్నప్పటికీ.. ఘర్షణలు రెచ్చగొట్టే ఉద్దేశంతో అతివాద వామపక్ష గ్రూపులు పోలీసులపైకి రాళ్లు రువ్వుతున్నాయని, ఇతర చర్యలకు పాల్పడుతున్నాయన్నారు. మరోవైపు నిరసనలను అణచివేసేందుకు పోలీసులు బలప్రయోగానికి పాల్పడుతున్నారని ఫ్రెంచ్ వామపక్ష నేత, అధ్యక్ష అభ్యర్థి జీన్ ల్యూక్ మెలన్‌చోన్ విమర్శించారు.

అల్బేనియాలో..

అల్బేనియాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుటుంబానికి చెందిన అభివృద్ధి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఈ ఏడాది మేలో నిరసనలు ప్రారంభమయ్యాయి. ఈ నెల మధ్య నుంచి పోలీసులు, ఆందోళనకారుల మధ్య తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. శనివారం అల్బేనియా రాజధాని టిరానాలో వేలాది మంది నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. నిరసనకారులు పలు ప్రభుత్వ భవనాలపై దాడులు చేశారని, డజన్ల సంఖ్యలో ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నామని, 300 మందికి పైగా నిరసనకారులు, పోలీసులకు గాయాలయ్యాయని అధికారులు వెల్లడించారు. శనివారం పోలీసులు రబ్బర్ బులెట్లు ప్రయోగించగా, కొందరు నిరసనకారులు భద్రతా దళాలపైకి బాణసంచా విసిరారు. ట్రంప్ కుటుంబానికి చెందిన లగ్జరీ హోటల్ ప్రాజెక్టు కారణంగా ఒకప్పుడు స్వచ్ఛంగా ఉన్న అల్బేనియా తీరప్రాంతంలోని కొంత భాగం ఇప్పుడు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నదని శాస్త్రవేత్తలు అంటున్నారు.

ఇటలీలో గళమెత్తిన విద్యార్థులు, రైతులు

ఇటలీలో పెరిగిన నిత్యావసరాలు, ఇంధన ధరలు, జీవన వ్యయ సమస్యలపై విద్యార్థులు, ట్రక్ డ్రైవర్లు, రైతులు ఆందోళన బాట పట్టారు. గత వారం పోలీసులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు జరిగాయి. పోలీసులు ఎంత అణచివేత చర్యలకు పాల్పడినప్పటికీ.. శనివారం దేశవ్యాప్తంగా వేలాది మంది నిరసనకారులు రోడ్లపైకి వచ్చారు. ఈ క్రమంలో పోలీసులు 110 మంది మైనర్లతో సహా వందలాది మందిని అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్లకు తరలించారు. నిరసన ప్రదర్శనలను కట్టడి చేసేందుకు ప్రధాని జార్జియా మెలోని ప్రభుత్వం ఇటీవల పలు కఠిన చర్యలకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో పోలీసులు ర్యాలీలకు ముందుగా అనేక చోట్ల సోదాలతో పాటు ఆందోళనకారులను అరెస్టు చేశారు.

పోర్చుగల్‌లో ఆందోళనలు

పోర్చుగల్‌లో గృహ కొనుగోలు శక్తి సంక్షోభం తీవ్రంగా ఉంది. 2017 నుంచి ఇళ్ల ధరలు రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి. అదే సమయంలో కొత్త లీజులకు అద్దెలు కూడా దాదాపు రెట్టింపయ్యాయి. దీని వల్ల ముఖ్యంగా యువత ప్రభావితమవుతోంది. ఈ నేపథ్యంలో విపరీతంగా పెరుగుతున్న అద్దెలు, జీవన వ్యయాల కారణంగా కుటుంబాలపై ఒత్తిడి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు ప్రారంభమయ్యాయి. పోలీసులు ఆదివారం లిస్బాన్‌లోని ఓ ఆందోళన క్యాంప్‌ను ధ్వంసం చేశారు. పలువురిని అరెస్టు చేశారు.

స్పెయిన్‌లో అద్దెలపై ఆగ్రహం

స్పెయిన్‌లో కీలక సమస్యగా మారిన గృహ సంక్షోభానికి వ్యతిరేకంగా ఉద్యమం తీవ్రమవుతోంది. ఉద్యమానికి మాడ్రిడ్‌లోని ఒక నిరసన శిబిరం కేంద్రంగా మారింది. ఆందోళనకారులు అక్కడే క్యాంటీన్, క్లినిక్ వంటివి ఏర్పాటు చేసుకున్నారు. ఒక 87 ఏళ్ల వృద్ధురాలు ఎంతో కాలంగా నివసిస్తున్న ఇంటి అద్దెను యాజమాని ఇటీవల ఇక్కసారిగా పెంచారు. అనంతర పరిణామాల నేపథ్యంలో ఆమెను పోలీసులు బలవంతంగా ఆ ఇంటి నుంచి ఖాళీ చేయించారు. ఈ ఘటన పెరుగుతున్న ఇంటి అద్దెల ధరలు, అద్దెకు ఉండే వారికి రక్షణ లేకుండా పోవడానికి వ్యతిరేకంగా గత నెల 26 నుంచి ఉద్యమానికి దారితీసింది. ఈ క్రమంలో అద్దెదారులను ఖాళీ చేయించడాన్ని పరిమితం చేయడం, నిరవధిక అద్దె ఒప్పందాలను అందించడం లక్ష్యంగా ప్రధాని పెడ్రో సాంచెజ్ ప్రభుత్వం రెండు హౌసింగ్ బిల్లులను ప్రవేశపెట్టింది. అయితే పార్లమెంటరీ ఆమోదం పొందడంలో మైనారిటీ ప్రభుత్వం విఫలమైంది. దీంతో సాంచెజ్ నవంబరు 29న ముందస్తు సాధారణ ఎన్నికలకు పిలుపునిచ్చారు.

మన్ కీ బాత్ మహోన్నతమైనది

యువతకు సరైన ప్రోత్సాహం లభిస్తే అసాధారణ విజయాలు

చిరుధాన్యాల సాగుతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

మేఘాలయ ఖండూలి గ్రామ మహిళల కృషి ప్రస్తావన

ఫైబర్ ఆప్టిక్స్ పితామహుడు నరీందర్ సింగ్ కపానీకి నివాళి

మహర్షి వాల్మీకి బోధనలు నేటికీ ఆదర్శం

దీపావళి వేళ స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించండి

మన్ కీ బాత్ లో ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ : ప్రజల కృషి, సేవాభావం, అంకితభావాన్ని దేశం ముందు ఆవిష్కరించేందుకు మన్ కీ బాత్ కార్యక్రమం ఒక గొప్ప వేదికగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ ప్రయాణం తనకు ఒక పవిత్ర యాత్రలా అని పిస్తోందని పేర్కొన్నారు. దేశ ప్రజల సామూహిక శక్తికి నమస్కరించే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పించిందన్నా రు. ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రకృతి పరిరక్షణ, స్వదేశీ ఉ త్పత్తుల ప్రోత్సాహం, వైద్య సేవల్లో సాంకేతికత వినియోగం, పరిశోధనలు, స్టార్టప్ల అభివృద్ధి తదితరాలను ప్రస్తావించారు. చిరుధాన్యాల సాగు, వాల్మీకి బోధనలు, సర్దార్ పటేల్ జయంతి, స్వాతంత్ర్య సమరయోధుడు భాయ్ పరమానంద్ జీవిత విశేషాలను ప్ర స్తావించారు. దేశ వారసత్వాన్ని కాపా డుకుంటూ ఐక్యతను బలోపేతం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఫైబర్ ఆప్టిక్స్ పితామహుడికి నివాళి

భారతీయ శాస్త్రవేత్త నరీందర్ సింగ్ కమినీ అందించిన సేవలు చిరస్మరణీయమని మోడీ కొనియాడారు. ఈ నెల 31న ఆయన శతజయంతిని పురస్క రించుకుని దేశం ఆ మహనీయుడిని స్మరించుకోనుందని తెలిపారు. పంజాబ్ లోని మోగా జిల్లాలో జన్మించిన రపానీ ప్రపంచవ్యాప్తంగా ఫైబర్ ఆప్టిక్స్ పితామహుడిగా గుర్తింపు పొందారని పేర్కొ న్నారు. అదే రోజున దేశ తొలి ఉపప్రధాని సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు. ఆ రోజున దేశవ్యాప్తంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాలు చేపట్టను న్నట్లు పేర్కొన్నారు.

చిరుధాన్యాల సాగుతో గ్రామీణాభివృద్ధి

చిరుధాన్యాల సాగు, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారత్ చేపట్టిన కార్యక్రమాలకు అంతర్జాతీయంగా మంచి స్పందన లభించిందని మోడీ తెలిపారు. ఈశాన్య భారతంలో చిరుధాన్యాల సాగుకు సుదీర్ఘ సంప్రదాయం ఉందని, కొంత కాలం తగ్గిన ఈ సాగు ఇప్పుడు తిరిగి పుంజుకుంటోందని పేర్కొన్నారు. సంప్రదాయ పంటలకు ఆధునిక విలువను జోడించడం ద్వారా రైతుల ఆదాయం పెరగడంతోపాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతోందని వివరించారు.

స్వదేశీ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లు

పండుగల వేళ ప్రజలు స్వదేశీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తుండటం సంతోషకరమని మోడీ అన్నారు. వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తి భారతీయ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్తుందని తెలిపారు. బిహార్లోని పూ ర్నియా నుంచి మఖానా గ్రీస్కు, కర్ణాటకలోని కలబురగి నుంచి కందిపప్పు మాల్దీవులకు ఎగుమతి అవుతున్నాయని ఉదాహరణలతో వివరించారు. మహారాష్ట్రలో గిరిజనులు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మెరుగైన ప్యాకేజింగ్ అందిస్తున్న శబరి నాచురల్స్ కార్యక్రమాన్ని ప్రశంసించారు.

మహిళల చొరవతో కొత్త ఆహార ఉత్పత్తులు

మేఘాలయ వెస్ట్ జైంతియా హిల్స్ జిల్లాలోని ఖండూలి గ్రా మాన్ని ప్రధాని ప్రస్తావించారు. అక్కడ చిరుధాన్యాల సాగు కొంతకాలంగా తగ్గిపోవడంతో.. పరిస్థితిని మార్చేందుకు గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు చిరుధాన్యాలతో వినూ త్న ఆహార ఉత్పత్తులను తయారు చేయడం ప్రారంభి ంచారని, ఫలితంగా ఉత్పత్తుల విక్రయాలు పెరగడంతోపాటు చిరుధాన్యాలకు డిమాండ్ కూడా పెరిగిందన్నారు. వెస్ట్ గారో హిల్స్ జిల్లాలోని సాడోలాపారా గ్రామానికి చెందిన రైతు చెక్కింగ్ సాంగ్మా కృషిని మోడీ ప్రశంసించారు. చిరుధా న్యాల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఆయన.. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ సాగు చేపట్టారని.. దీంతో ఆదాయం పెరగడంతోపాటు గ్రామంలో చిరుధాన్యా ల సాగుపై అవగాహన విస్తరించిందన్నారు.

వాల్మీకి బోధనలు నేటికీ ఆదర్శం

మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని రామాయ ణంలోని విలువలను ప్రధాని ప్రస్తావించారు. వేల సంవత్స రాలు గడిచినా రామాయణం సమాజానికి కొత్త ఆలోచనలు, జీవన పాఠాలను అందిస్తూనే ఉందన్నారు. పట్టుదల, సేవ, కరుణ, సామాజిక సామరస్యం వంటి విలువలను మహర్షి వాల్మీకి తన రచన ద్వారా చాట చెప్పారని తెలిపారు. అయోధ్య విమానాశ్రయానికి మహర్షి వాల్మీకి పేరు పెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



భాయ్ పరమానంద్ సేవలు చిరస్మరణీయం

స్వాతంత్ర్య సమరయోధుడు, ఆర్యసమాజ్ నాయకుడు భాయ్ పరమానంద్ 150వ జయంతిని నవంబర్ 4న దేశం జరుపుకోనుందని మోడీ తెలిపారు. ఆయన జీవితం, ఆదర్శాలు తనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. గయానా పర్యటన సందర్భంగా అక్కడి ఆర్యసమాజ్ స్మారక చిహ్నాన్ని సందర్శించే అవకాశం తనకు లభించిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భాయ్ పరమానంద్ కీలక పాత్ర పోషించారని, గదర్ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరిగా ఉన్నారని మోడీ వివరించారు.

మన్ కీ బాత్ .. 12 ఏళ్ల ప్రజా ప్రయాణం

మన్ కీ బాత్ కార్యక్రమం 12 ఏళ్ల క్రితం విజయదశమి పర్వదినాన ప్రారంభమైందని ప్రధానిమోడీ గుర్తుచేశారు. అప్పటి నుంచి నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో శ్రోతలు తనకు సహ ప్రయాణికులుగానే కాకుండా మార్గదర్శకులుగా నిలిచారని చెప్పారు. దేశంలోని సామాన్య ప్రజల శ్రమ, ధైర్యం, నిబద్ధత, సేవాభావాన్ని దేశానికి పరిచయం చేయడానికి ఇది గొప్ప అవకాశంగా మారిందన్నారు. ప్రజల కృషిని దగ్గరగా అర్థం చేసుకోవ డానికి.. వారి సహకారానికి వందనం చేయడానికి ఈ ప్రయాణం ఒక 'తీర్థయాత్ర'లాంటిదని మోడీ అభివర్ణించారు.

గంగానదిపై గగన విన్యాసాలు

హాజరై వీక్షించిన ప్రధాని మోడీ, సీఎం యోగి ఆదిత్యనాథ్

వారణాసి: ప్రధానమంత్రి నరేంద మోడీ తన లోక్సభనియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్లోని వారణాసిలో వాయుసేన దినోత్సవ ప్రత్యేక ప్రదర్శనను వీక్షించారు. ప్రధానితో పాటు యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, రక్షణ మంత్రి రాజీనాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. భారత వాయుసేన 94వ వార్షికోత్సవం సందర్భం గా వారణాసిలో మొట్టమొదటి వైమానిక ప్రదర్శనలో భాగంగా అద్భుతమైన వైమానిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. నమో ఘాట్లో రేజస్, లైట్ కంబాట్ హెలికాప్టర్ ప్రచండ్. ఎస్ యు-30ఎంకేఐ. రఫేల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇండియన్ నేవీతో పాటు ఆర్మీకి చెందిన విమానాలు కూడా పాల్గొన్నాయి. సూర్య కిరణ్ ఏరోబాటిక్ టీమ్, సారంగ్ హెలికాప్టర్ డిస్ప్లే టీమ్ తో పాటు ఐఏఎఫ్ ప్రముఖ ప్రదర్శన బృందాలు పాల్గొన్నాయి. నగరంలో తొలిసారిగా జరిగిన ఈ ప్రత్యేక వైమానిక ప్రదర్శనలో దాదాపు 100 ఐఏఎఫ్ విమానాలు అద్భుతమైన విన్యాసాలు ప్రదర్శించాయి. అంతకుముందు వారణా సిలో నెలకొల్పిన అరవింద్ లిమిటెడ్ వస్త్ర తయారీ కేంద్రాన్ని ప్రధాని ప్రారంభిం చారు. ఇది ఈ ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన ముందడుగు అని పీఎంఓ ఒక ప్రకటనలో తెలిపింది.

ప్రభుత్వ ఒత్తిడిని కొలీజియం ప్రతిఘటించాలి

కొలీజియం భేటీకి ముందే జడ్జిల పేర్లపై ముందస్తు ఆమోదం కోరారు

ప్రభుత్వంతో సంప్రదింపులకు, ముందస్తు ఆమోదానికి మధ్య తేడాను గుర్తించాలి

న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించాలంటే.. ప్రభుత్వ ఒత్తిడిని కొలీజియం ప్రతిఘటించాలి

'పితౌట్ ఫియర్ ఆర్ ఫేవర్' పుస్తకంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎస్కే కౌల్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు, హైకోర్టులలో న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ జోక్యం, మాజీ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీరుపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ సంచలన ఆరోపణలు చేశారు. జస్టిస్ చంద్రచూడ్ అతిగా ప్రభుత్వానికి తలొగ్గారని, అవసరానికి మించి సానుకూలంగా వ్యవహరించారని పేర్కొన్నారు. న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన పేర్లపై కేంద్ర ప్రభుత్వం నుంచి ముందస్తు ఆమోదం కోరారని ఆరోపించారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించాలంటే.. ప్రభుత్వ ఒత్తిడిని సుప్రీంకోర్టు కొలీజియం ప్రతిఘటించాలని స్పష్టం చేశారు. త్వరలో విడుదల చేయనున్న తన ఆత్మకథ 'వితౌట్ ఫియర్ అర్ ఫేవర్' పుస్తకంలో, ఒక ఆంగ్ల వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జస్టిస్ ఎస్కే కౌల్ ఈ వివరాలను వెల్లడించారు. సుప్రీంకోర్టులో ఆరుగురు న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి కొలీజియం సమావేశం అంశాన్ని ప్రస్తావిస్తూ జస్టిస్ ఎస్కే కౌల్ పలు వివరాలు వెల్లడించారు. "ఆరుగురు న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి కొలీజియం సమావేశమైంది. ఐదుగురి పేర్లపై ముందస్తుగానే అంగీకారం కుదిరింది. ఆరో అభ్యర్థి పేరును జస్టిస్ చంద్రచూడ్ ప్రతిపాదించారు. ఆ వ్యక్తి నియామకానికి సంబంధించి ముందస్తుగా ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలుసుకోవాలని భావించారు. నన్ను పక్కనే ఉన్న ఒక గదిలోకి తీసుకెళ్లి.. ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఫోన్ చేయాలా? అని అడిగారు. ప్రభుత్వంతో సంప్రదింపులకు, ముందస్తు ఆమోదం కోరడానికి తేడా ఉంది. కొలీజియం అధికారికంగా చర్చించడానికి ముందే ప్రభుత్వ అనుమతి కోరడమంటే.. దాన్ని ముందస్తు ఆమోదం తీసుకోవడంగానే నేను భావించాను. దానికి నేను సానుకూలత వ్యక్తం చేయలేదు. దురదృష్టకరం ఏమిటంటే ఇలాంటివి చీఫ్ జస్టిస్ చంద్రచూడ్కు ముందు, ఆ తర్వాత కూడా జరిగాయి, జరుగుతున్నాయి. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించుకోవాలంటే.. ప్రభుత్వ ఒత్తిడిని కొలీజియం ప్రతిఘటించాలి. న్యాయమూర్తుల నియామకంపై కొలీజియం నిర్ణయం తర్వాతే, అవసరమైతేనే ప్రభుత్వంతో సంప్రదింపులు జరగాలి" అని జస్టిస్ ఎస్కే కౌల్ స్పష్టం చేశారు. న్యాయపరమైన అంశాల్లో జస్టిస్ చంద్రచూడ్కు లోతైన పరిజ్ఞానం ఉందని, కానీ ప్రభుత్వంతో సంప్రదింపులు, సహకారం విషయంలో ఆయన అవసరానికి మించి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారని అభిప్రాయపడ్డారు. జస్టిస్ చంద్రచూడ్ సీజేఐగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఆయనకు సహకరిస్తానని చెప్పానని వివరించారు. అయితే ప్రభుత్వంతో వ్యవహరించే అంశంలో అభిప్రాయ భేదాలతోనే తమ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. ఇక మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని అంశాలపై విచారణను తన ధర్మాసనం నుంచి మరో ధర్మాసనానికి మార్చినప్పుడు తాను తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశానని జస్టిస్ కౌల్ వివరించారు. కేసులో ఎలా తీర్పు రావొచ్చన్న అంచనాలు, సందేహాల ఆధారంగా ఒక ధర్మాసనం నుంచి మరో ధర్మాసనానికి విచారణను మార్చడం సరికాదన్నారు. జస్టిస్ ఎస్కే కౌల్.. 2022 జూన్ నుంచి 2023 డిసెంబరులో రిటైర్ అయ్యే వరకు సుప్రీంకోర్టు కొలీజియంలో సభ్యులుగా ఉన్నారు.

న్యాయవ్యవస్థ స్వతంత్రత ప్రశ్నార్థకం: కాంగ్రెస్

జస్టిస్ ఎస్కే కౌల్ వెలిబుచ్చిన అభిప్రాయాలు, వెల్లడించిన అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని కాంగ్రెస్ విమర్శించింది. మోదీ ప్రభుత్వ హయాంలో న్యాయవ్యవస్థ స్వతంత్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. "జస్టిస్ కౌల్ చెప్పిన విషయాలను జస్టిస్ చంద్రచూడ్ ఖండించలేదు. సున్నితమైన కేసుల్లో ధర్మాసనాల మార్పులు, నియామకాల్లో ప్రభుత్వ ఒత్తిళ్లు న్యాయవ్యవస్థ స్వతంత్రతపై ఆందోళనను మరింత పెంచుతున్నాయి" అన్నారు.

యాదాద్రి ప్లాంట్ను ఎందుకు పూర్తి చేయలేదు?

పదేళ్లు కమీషన్లు ఏరుకోవడం తప్ప విద్యుత్తు మంత్రిగా ఏనాడైనా సమీక్ష చేశావా?

జగదీశ్రెడ్డిపై ప్రభుత్వ విప్ వీరేశం ధ్వజం

ప్రజా దీవెన, హైదరాబాద్ : పదేళ్లు అధికారంలో ఉండి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ను ఎందుకు పూర్తి చేయలేకపోయారంటూ మాజీ మంత్రి జగదీశ్రెడ్డిని ప్రభుత్వ విప్ వేముల వీరేశం నిలదీశారు. కమీషన్లు ఏరుకోవడం తప్ప విద్యుత్తుశాఖ మంత్రిగా ఏనాడైనా సమీక్ష చేశావా అని ప్రశ్నించారు. చేసిన విధ్వంసం, నష్టాన్ని కప్పి పుచ్చుకునే ఆరాటంలో ప్రజలకు అబద్ధాలు చెప్పే ప్రయత్నం జగదీశ్ రెడ్డి చేస్తున్నాడని, తన మాటలతో సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నాడన్నారు. ఆదివారం సీఎల్పీ మీడియా హాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. 'యాదాద్రి పవర్ ప్లాంట్ కోసం విదేశాల నుంచి బొగ్గు దిగుమతికి ఒప్పందాలు చేసుకున్నది.. ప్రతిమ గ్రూప్కు బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం కల్పించి 50 ఏళ్లలో రూ.లక్ష కోట్లు కట్టబెట్టే ప్రయత్నం చేసింది నిజం కాదా? పవర్ ప్లాంట్ నిర్మాణ వ్యయం అంచనాలు పెంచింది వాస్తవం కాదా? ఎక్కువ ధరకు ఛత్తీస్గఢ్తో విద్యుత్తు కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నది బీఆర్ఎస్ సర్కారు కాదా? దీని వెనకున్న లోపాయికారి ఒప్పందం ఏంటి?' అంటూ నిలదీశారు. ఈ అక్రమాలు బయటికి వస్తాయన్న భయంతోనే జగదీశ్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడన్నారు. అప్పుల కుప్ప తెలంగాణను ప్రజలకు ఇచ్చి, ఆస్తులు మాత్రం బీఆర్ఎస్ నేతలు సంపాదించుకున్నారని ఆరోపించారు. జగదీశ్ రెడ్డి నల్లగొండ జిల్లాకు ఆయన ఒక శాపంగా మారాడంటూ ధ్వజమెత్తారు. కాళేశ్వరం పేరుతో రూ.లక్షన్నర కోట్ల ప్రజాధనాన్ని గంగపాలు చేసిన బీఆర్ఎస్ నేతలు.. నీళ్లు ఎత్తిపోయాలంటూ అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అనిల్కుమార్రెడ్డి మండిపడ్డారు.

కేటీఆర్.. నీ దొంగ ఏడుపులు చాలు

ఆ నీళ్లు ఏపీకి పోవు.. దేవాదులలోనే ఎత్తిపోస్తున్నాం..

దిగువన సీతారామ ద్వారా ఒడిసిపడుతున్నాం

ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకో: ఆది శ్రీనివాస్

ప్రజా దీవెన, హైదరాబాద్ : 'కన్నెపల్లి పంప్హౌస్ దగ్గర నుంచి గోదావరి నీళ్లు కిందకు అన్యాయంగా పోతున్నాయంటూ కేటీఆర్ దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడు. ఆయన దొంగ ఏడుపులు చాలు. ఆ నీళ్లు ఎక్కడికీ పోవు. తెలంగాణ అవసరాల కోసమే వాడుతున్నాం. దేవాదులలో నీళ్లను నిరంతరం ఎత్తిపోస్తున్నాం. తర్వాత కింద ఉన్న సీతారామ ఎత్తిపోతలతో నీటిని ఒడిసిపడుతున్నాం. తెలంగాణ నుంచి వెళ్లే గోదావరి నీటిని ప్రభుత్వం సంపూర్ణంగా వాడుకుంటోంది' అంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. కమీషన్లకు కక్కుర్తి పడి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరాన్ని నిర్మించి కూలేశ్వరం చేసిన కల్వకుంట్ల కుటుంబం ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతోందని ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. కాళేశ్వరం నుంచి వెళ్లిపోయిన నీళ్లన్నీ ఏపీకే పోతున్నాయని కేటీఆర్, ఆయన భజన బృందం తప్పుడు ప్రచారం చేస్తోందని.. అది మానుకుంటే మంచిదన్నారు. 'కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తి పోయాలని కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు పదే పదే మాట్లాడుతున్నారు. మేడిగడ్డ కుంగిన విషయం ఈ సన్నాసులకు తెలియదా? దీనిపై ఇప్పటివరకు ప్రజలకు క్షమాపణ కూడా చెప్పలేదు. కాళేశ్వరం బ్యారేజీల్లో నీటిని నింపితే కొట్టుకుపోవడం ఖాయమని ఎన్డీఎసఏ ఇచ్చిన నివేదిక కేటీఆర్కు కనిపించడం లేదా? అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీ వచ్చింది. అక్కడ నీళ్లు నిల్వ చేసే పరిస్థితి లేదు. అయినా ఎందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారు?' అంటూ నిలదీశారు. కేటీఆర్ గడ్డం పెంచితే సరిపోదని, బుర్రలో మెదడు కూడా ఉండాలన్నారు. కాళేశ్వరం ఎప్పుడైతే కూలేశ్వరం అయిందో, ఆ నాడే కల్వకుంట్ల కుటుంబం ఖతమైపోయిందని విమర్శించారు. కన్నెపల్లి పంప్హౌస్ దగ్గర 20 వేల క్యూసెక్కుల నీళ్లు ప్రవహిస్తున్నాయని, అవి నేరుగా ఏపీకి పోతున్నాయని కేటీఆర్ దిమాక్ లేని మాటలు మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ విజయరమణారావు ధ్వజమెత్తారు. ఆ నీళ్లు దేవాదుల, సీతారామసాగర్ల ద్వారా ఎత్తిపోస్తున్నామని చెప్పారు. ఇది తెలిసి కూడా సిగ్గు లేకుండా కేటీఆర్.. తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఓ ప్రకటనలో మండిపడ్డారు. కేటీఆర్ మాటలు రైతులు, ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాళేశ్వరం బ్యారేజీల్లో నీళ్లు నింపితే ఉండవని.. వాటిని రీడిజైన్ చేయాలని సీఎం రేవంత్రెడ్డి, మంత్రి ఉత్తమ్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాళేశ్వరం నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఏనాడైనా చుక్క నీరు ఇచ్చారా అంటూ కేటీఆర్ను ప్రశ్నించారు. ఉమ్మడి మెదక్ జిల్లాను సస్యశ్యామలం చేయడానికి, కేసీఆర్ ఫాం హౌస్కు నీళ్లు తెచ్చుకోవడం కోసమే కాళేశ్వరం నిర్మించారని దుయ్యబట్టారు. ప్రాణహిత-చేవెళ్ల కోసం రూ.11 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని, మరో రూ.20 వేల కోట్లు ఖర్చుపెట్టి తుమ్మిడిహెట్టి పూర్తి చేసి ఉంటే చేవెళ్ల వరకు నీళ్లు వచ్చేవని వ్యాఖ్యానించారు.

ఎఫ్సీఐకి బియ్యం సరఫరాలో భారీగా అక్రమాలు

14 మంది మిల్లర్ల అరెస్టు.. సన్న బియ్యాన్ని మార్కెట్లో అమ్ముకొని ఆ స్థానంలో దొడ్డు బియ్యం

ప్రజా దీవెన, హైదరాబాద్ : భారత ఆహార సంస్థ (ఎఫ్సీఐ)కు చేయాల్సిన సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు జరుగుతున్నట్లు సీఐడీ అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి ములుగు, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లోని 16 మిల్లుల్లో సోదాలు నిర్వహించి 14చోట్ల అక్రమాలు జరిగినట్లు నిర్ధారించారు. 2025-26లో నాణ్యమైన సన్న బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకొని.. ఆ స్థానంలో తక్కువ ధర గల దొడ్డు బియాన్ని సరఫరా చేసినట్లు గుర్తించారు. వేర్వేరుగా 3 కేసులు నమోదు చేసి 14 మంది మిల్లర్లను అరెస్టు చేసినట్లు సీఐడీ డీజీ చారుసిన్హా వెల్లడించారు. ఆదివా రం తెల్లవారుజామునే మిల్లుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. బియ్యం సరఫరాలో అక్రమాలు జరుగుతున్నాయంటూ పౌరసరఫరాల శాఖ సేకరణ విభాగం జనరల్ మేనేజర్ శనివారం సీఐడీ అధికారు లకు ఫిర్యాదు చేశారు. వెంటనే అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. 2025- 26లో రాష్ట్ర ప్రభుత్వం కస్టమ్ మిల్లింగ్ కోసం 71.86లక్షల మెట్రిక్ టన్ను ల ధాన్యాన్ని సేకరించింది. ఈ ధాన్యాన్ని మిల్లు ఆడించి ఎఫ్సీఐకి 59.60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లర్లు సరఫరా చేయాల్సిందని లెక్క గట్టారు. ఈ క్రమంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ఫోర్స్(ఈటీఎఫ్) బృందాలు పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించారు. మిల్లర్లు సరఫరా చేసిన బియ్యాన్ని ల్యాబ్లలో పరీక్షించి ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లు గుర్తించారు. ఈ వ్యవహారం కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఒప్పంద నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వానికి భారీ నష్టం కలిగించే దిగా ఉండటంతో ఉన్నతాధికారులు విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లా రు. దీంతో సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేయాలని ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలొచ్చాయి. అనంతరం తనిఖీల్లో తేలిన అంశాలను ఉన్నతాధికారులు ఫిర్యాదు రూపంలో సీఐడీ అధికారులకు అందజేశారు. రంగం లోకి దిగిన సీఐడీ అధికారులు 14 మిల్లుల్లో కేటాయింపు నిబంధనలకు విరుద్ధంగా 3,385.820 మెట్రిక్ టన్నుల దొడ్డుబి య్యాన్ని సరఫరా చేసినట్లు గుర్తించారు. దీనివల్ల బోనస్ రూపంలో ప్రభుత్వానికి రూ.1.69 కోట్ల నష్టం కలిగిందని సీఐడీ అధికారులు అంచనా వేశారు. మరోవైపు.. ఈ అక్రమాలను గుర్తిం చాక కస్టమ్ మిల్లింగ్ కోసం కేటాయించిన 45,414.833 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికారులు నిలిపివేశారు. ఆ రకంగా ప్రభుత్వానికి రూ.242 కోట్ల మేర నష్టాన్ని నిలువరించారు. ఈ అక్రమాల్లో అధికా రుల పాత్ర, ఇతర వ్యక్తుల ప్రమేయం ఉందా? అనే కోణంలో దర్యాప్తు జరుపుతామని చారుసిన్హా తెలిపారు. కాగా సీబీఐ అధికారులు అరెస్టు చేసిన 14 మంది మిల్లర్లలో ములుగు జిల్లాకు చెందిన ఏడుగురు, నిజా మాబాద్ జిల్లాకు చెందిన నలుగురు, కరీంనగర్ జిల్లాకు చెందిన ముగ్గురు ఉన్నారు. అయితే ములుగు జిల్లాలో రైస్ మిల్లర్ల అసోసియేషన్కు ఎన్నికలు జరిగిన రోజే ఈ అరెస్టులు జరిగాయి. అరెస్టయిన వారిలో అధ్యక్ష పదవికి పోటీ చేయాలనుకున్న బాదం ప్రవీణ్ కూడా ఉన్నారు. సీఐడీ అధికారులు ఆ ఏడుగురు మిల్లర్లను సంఘం కార్యాలయానికి తీసుకొచ్చి ఓటు వేయించాక వెంట తీసుకెళ్లారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

ప్రాచీన కళలను కాపాడుకుందాం

పల్లె కవులు, కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర యాదగిరి



శాలిగౌరారం : తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలైన ప్రాచీన కళలను కాపాడుకుని, భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పల్లె కవులు, కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్ర యాదగిరి అన్నారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో అంతరించిపోతున్న యక్షగాన కళకు పునర్వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో గత రెండు రోజులుగా "సీతారామ వనవాసం – శ్రీరామ పట్టాభిషేకం" యక్షగాన ప్రదర్శన అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్ర యాదగిరి జ్యోతి ప్రజ్వలన చేసి, యక్షగానాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సినిమాలు, టీవీల ప్రభావంతో యక్షగానం, బుర్రకథ, ఒగ్గుకథ వంటి ప్రాచీన కళలు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారానే కళాకారులకు జీవనోపాధి, కళలకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఆకారం గ్రామస్తులు యక్షగానం కోసం చూపిన చొరవ అభినందనీయమని, ప్రతి గ్రామంలో ఇలాంటి కళలను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వలిశెట్టి చంద్రకళ – దశరథ, ఉప సర్పంచ్ అయితగోని లక్ష్మయ్య,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించారు.

వారం గడిచినా వీడని జమ్మి చెట్టు నరికివేత మిస్టరీ

అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై స్థానికుల ఆగ్రహం



శాలిగౌరారం: నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో జమ్మి చెట్టు నరికివేత ఘటన రోజురోజుకూ మిస్టరీగా మారుతోంది. శాలిగౌరారం లోని బస్టాఫ్ వద్ద ఉన్న జమ్మి చెట్టును ఈ నెల 18 న ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేసి వారం రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క నిందితుడిని కూడా పోలీసులు పట్టుకోలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పవిత్రమైన జమ్మి చెట్టు నరికివేతపై అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటన జరిగినప్పటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా సంఘటన స్థలాన్ని సందర్శించలేదని, ప్రజాప్రతినిధులు కనీసం స్పందించకపోవడం దారుణమని మండిపడుతున్నారు.

హిందువులు అత్యంత పవిత్రంగా భావించే జమ్మి చెట్టును నరికి వేస్తే, అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఏదైనా గూడుపుఠాణి ఉందా అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

రాజకీయ కోణమా? వ్యక్తిగత కక్షా?

ఈ నరికివేత వెనుక రాజకీయ కోణం ఉందా, లేక వ్యక్తిగత కక్షలతో చేశారా అనే విషయంలో ఇప్పటివరకు పోలీసులు క్లారిటీ ఇవ్వలేకపోయారు. దీంతో ఈ ఘటన మరింత మిస్టరీగా మారింది. వారం రోజులుగా దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప, నిందితులను పట్టుకునే చిత్తశుద్ధి పోలీసుల్లో కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, జమ్మి చెట్టు నరికివేత వెనుక ఉన్న దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని శాలిగౌరారం వాసులు హెచ్చరిస్తున్నారు.

చిల్లర ఇవ్వలేదని.. లేడీ కండక్టర్‌ను బస్సులో నుంచి తోసేసిన మహిళ

అశ్వాపురం, అక్టోబరు 25 : తీసుకున్న టికెట్‌పై చిల్లర ఇవ్వలేదని ఓ ప్రయాణికురాలు మహిళా కండక్టర్‌ను కదులుతున్న బస్సులో నుంచి కిందకు తోసేసింది. దీంతో బస్సు చక్రాల కింద పడి ఆ మహిళా కండక్టర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం వద్ద ఆదివారం చోటుచేసుకుంది. మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్న పల్లెవెలుగు బస్సులో కల్యాణపురం స్టేజీ వద్ద మౌనిక అనే మహిళ తన కుమారుడితో కలిసి ఎక్కింది. తన ఆధార్ కార్డు చూపడంతో పాటు కుమారుడికి హాఫ్ టికెట్ కోసం కండక్టర్ ప్రవళికకు రూ.100 నోటు ఇచ్చి టికెట్ తీసుకుంది.ఎ తాను దిగాల్సిన మిట్టగూడేనికి వచ్చే ముందు తనకు రావాల్సిన డబ్బులు అడిగింది. చిల్లర లేవని రూ.10 చెల్లించి డబ్బులు వెనక్కు తీసుకోవాలని మౌనికను కండక్టర్ కోరింది. అందుకు ఆమె ససేమిరా అనడంతో.. ఇద్దరి మధ్య వాగ్వాదం చెలరేగింది. బస్సును పోలసస్టేషన్ వద్ద ఆపుతానని కండక్టర్ ప్రవళిక ఫుట్‌బోర్డు వద్ద నిలుచుని చెబుతుండగా.. మౌనిక బలంగా తోసివేసింది. దీంతో కండక్టర్ కిందపడగా.. ఆమె కాళ్లపై నుంచి బస్సు వెనుక చక్రాలు వెళ్లడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రయాణికులు వెంటనే ఆమెను భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అశ్వాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన మహిళతో పాటు బస్సును పోలీసుస్టేషన్‌కు తరలించారు.

డిండి ప్రాజెక్టు కు 0.5 టీఎంసీల నీటి కేటాయింపు హర్షణీయం

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్య,
నల్గొండ రైతాంగ చిరకాల ఆ కాంక్షలకు ముందడుగు
డీకే అరుణ డిండి ప్రాజెక్టు రద్దు వ్యాఖ్యలు సరికాద
పాలమూరు,రంగారెడ్డికి జాతీయ హోదా కోసం కృషి చేయాలి



ప్రజా దీవెన, నల్లగొండ: డిండి ఎత్తిపోతల పథకానికి 0.5 టీ ఎంసీల నీటిని కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీ సుకున్న నిర్ణయం హర్షణీయ మ ని తెలంగాణ శాసన మండలి చై ర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నా రు. ఈ నిర్ణయం ఉమ్మడి నల్గొం డ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష లను నెరవేర్చే దిశగా కీలక ముం దడుగని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ప్ర త్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నల్గొండలోని తన క్యాంపు కార్యా లయంలో ఆదివారం నిర్వహిం చిన మీడియా సమావేశంలో గు త్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర సాగు నీటి ప్రాజెక్టులు, కృష్ణా జలాల వి నియోగం, డిండి ఎత్తిపోతల పథ కం, పాలమూరు--రంగారెడ్డి ప్రా జెక్టులపై మాట్లాడారు.

డిండి ప్రాజెక్టు రద్దు వ్యాఖ్యలు సమంజసం కాదు

డిండి ప్రాజెక్టును రద్దు చేయాలం టూ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలు సరికా వని గుత్తా అభిప్రాయపడ్డారు. ప్రాంతాల మధ్య విభేదాలు సృ ష్టించడం కంటే, రెండు జిల్లాల రై తాంగానికి ప్రయోజనం చేకూర్చే లా ప్రజాప్రతినిధులు కృషి చేయా లని సూచించారు. బీజేపీ ఎంపీ గా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీ సుకొచ్చి పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా సాధించాలని కోరారు. జా తీయ హోదా లభిస్తే నిధుల సమీ కరణకు, ప్రాజెక్టు పనుల వేగవం తానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు జీవ నాధారం డిండి

డిండి ఎత్తిపోతల పథకం కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కా దని, దశాబ్దాలుగా ఫ్లోరైడ్ స మస్యతో ఇబ్బందులు ఎదు ర్కొం టున్న దేవరకొండ, మునుగోడు ప్రాంతాల ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలనే లక్ష్యంతో రూపొందించిన కీలక పథకమని గుత్తా సూచించారు. రైతులకు వీ లైనంత త్వరగా సాగునీరు అం దించేందుకు అందుబాటులో ఉ న్న అన్ని మార్గాలను వినియోగిం చుకోవాలని అన్నారు.

పాలమూరు రైతాంగానికి సాగు నీరు అత్యవసరం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లో సుమారు 10 లక్షల ఎకరా లకు సాగునీరు అందించాలనే ప్రతిపాదనలు ఉండగా, 8.50 లక్షల ఎకరాలకు సంబంధించిన సాగునీటి సదుపాయాలు ఉన్నా యని గుత్తా తెలిపారు. పాల మూరు ప్రాంతంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న వలసలను అరి కట్టాలంటే రైతులకు సాగునీరు అందించడం అత్యంత కీలకమని చెప్పారు.పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంత రై తాంగానికి గణనీయమైన ప్రయో జనం చేకూరుతుందని పేర్కొ న్నారు. నల్గొండ, మహబూబ్ న గర్ జిల్లాల రైతులు నీటి కోసం ప రస్పరం వివాదాలు పడటం వల్ల రెండు ప్రాంతాలకూ నష్టమే జరు గుతుందని హెచ్చరించారు. ఇరు జిల్లాల రైతాంగ ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన ల క్ష్యం కావాలని స్పష్టం చేశారు.

చర్చలతోనే జల సమస్యలకు పరిష్కారం

రాష్ట్రాల మధ్య జలవనరులకు సంబంధించిన సమస్యలను చ ర్చల ద్వారా పరిష్కరించుకో వా లని గుత్తా సుఖేందర్ రెడ్డి సూ చించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తో తెలంగాణ ప్రభుత్వం జరుపు తున్న చర్చలు సఫలమై రాష్ట్రా నికి అనుకూలమైన ఫలితాలు రావాలని ఆకాంక్షించారు. సాగు నీటి ప్రాజెక్టుల కోసం నిరంతరం కృషి చేస్తున్న సీపీఐ, సీపీఎం నా యకులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులను అభినందించారు.

ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు, నీటి లభ్యతకు సం బంధించిన పరిస్థితులను ప్రజ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని పేర్కొన్నారు. రా ష్ట్రంలోని పెండింగ్ సాగునీటి ప్రా జెక్టులను పూర్తి చేయాలనే సంక ల్పంతో ప్రభుత్వం ముందుకు సా గుతోందని తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా రైతు ల ప్రయోజనాలే ముఖ్యం

ప్రాంతీయ విభేదాలు, రాజకీయా లకు అతీతంగా నల్గొండ, మహ బూబ్‌నగర్ జిల్లాల రైతాంగ ప్ర యోజనాల కోసం ప్రజాప్రతినిధు లు, రాజకీయ పార్టీలు, ప్రజాసం ఘాలు సమష్టిగా కృషి చేయాల ని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కృష్ణా బేసిన్‌లో పెండింగ్ ప్రాజె క్టు లను త్వరితగతిన పూర్తి చేసి రై తులకు సాగునీరు అందించడమే అత్యంత ప్రాధాన్య అంశమని ఆయన స్పష్టం చేశారు.

మునుగోడులో కరువు విలయ తాండవం

రైతుల కన్నీళ్లు ప్రభు త్వానికి కనిపించడం లేదా?
కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నిప్పులు



ప్రజా దీవెన, చండూరు: రాష్ట్రంలో కరువు విలయతాండ వం చేస్తోందని, ముఖ్యంగా ము నుగోడు నియోజకవర్గంలో రైతు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మాజీ మంత్రి, ఎమ్మె ల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వి మర్శించారు. చండూరులో మీ డియాతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయి లో విరుచుకుపడ్డారు. నియోజక వర్గంలో ఎటుచూసినా ఎండిపో యిన పత్తి చేలు, వరి పొలాలే క నిపిస్తున్నాయని, రైతుల కష్టాల ను పట్టించుకునే నాథుడే కరువ య్యాడని ఆరోపించారు.

రైతుల సమస్యలు పట్టించుకో వడం లేదని విమర్శ

మునుగోడు ఎమ్మెల్యేకు నియోజ కవర్గ ప్రజల సమస్యలపై శ్రద్ధ లే దని జగదీష్ రెడ్డి విమర్శించారు. మంత్రి పదవుల పంచాయితీలు, కాంట్రాక్టులు, బిల్లుల వ్యవహారా లకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆ రోపించారు. మునుగోడు ప్రాం తం తీవ్ర సమస్యల్లో చిక్కుకు న్నా, ప్రజల కష్టాలను పరిష్కరిం చేందుకు తగిన చర్యలు తీసు కోవడం లేదని మండిపడ్డారు.నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రు లు ఉన్నప్పటికీ అభివృద్ధి పను లు ఆశించిన స్థాయిలో జరగడం లేదని విమర్శించారు. హెలికాప్ట ర్లలో తిరగడం తప్ప ప్రజలకు ఒ రిగిందేమీ లేదని వ్యాఖ్యానించా రు.

24 గంటల ఉచిత విద్యుత్ ఏదీ?

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందిం చిన 24 గంటల ఉ చిత విద్యుత్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అందించలేకపో తోం దని జగదీష్ రెడ్డి ఆరోపించారు. రైతులకు రోజుకు ఐదారు గంట ల విద్యుత్ కూడా సరిగా రావ డం లేదని, దీంతో మోటార్లు, స్టా ర్టర్లు కాలిపోతున్నాయని అన్నా రు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే రోజు ల తరబడి మరమ్మతులు చేయ డం లేదని విమర్శించారు. రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చే శారు. ప్రజలు ప్రభుత్వ పనితీ రు ను గమనిస్తున్నారని, తగిన స మయంలో ప్రజలే తమ తీర్పుతో సమాధానం చెబుతారని హెచ్చ రించారు.

మళ్లీ ఫ్లోరైడ్ సమస్య తలెత్తిం ద ని ఆరోపణ

మునుగోడు ప్రాంతంలో మరోసా రి ఫ్లోరైడ్ సమస్య తలెత్తుతోంద ని జగదీష్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తో ఫ్లోరైడ్ సమస్యను నియంత్రిం చి, ప్రజలకు సురక్షిత తాగునీరు అందించారని పేర్కొన్నారు. ప్రస్తు త ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల కు తాగునీరు అందించడంలో వి ఫలమవుతోందని ఆరోపించారు.ప్రజలకు కనీస మౌలిక వసతు లు, రైతులకు నాణ్యమైన విద్యు త్, తాగునీరు అందించడంలో ప్ర భుత్వం తక్షణ చర్యలు తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశా రు.

నల్లగొండలో గ్రాడ్యుయేట్ ఎమ్మె ల్సీ ఓటు నమోదు

నల్లగొండ:గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండ ప ట్టణంలో ఓటరు నమోదు ప్రక్రి య ఊపందుకుంది. శనివారం నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమానికి పలువురు యువ కులు, విద్యావంతులు స్వచ్ఛం దంగా తరలివచ్చి తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ఓటరు నమోదుకు సంబంధించిన ఫారా లను అందజేసిన యువత అనం తరం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీష్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన యువతను అభినందించి, ప్రజాస్వామ్య ప్రక్రి యలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

యువత చైతన్యంతోనే మార్పు సాధ్యం

ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మా ట్లాడుతూ యువత చైతన్యవం తంగా ఆలోచించి, తమ ఓటు హక్కును బాధ్యతగా వినియో గించుకోవాలని అన్నారు. ఎన్ని క ల సమయంలో ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమ ర్శించారు. రాబోయే గ్రాడ్యుయే ట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల ఆ కాంక్షలకు అనుగుణంగా తీర్పు ఇవ్వాలని యువతకు పిలుపుని చ్చారు.గ్రాడ్యుయేట్లు ఓటరు న మోదును పూర్తి చేసుకోవడంతో పాటు, ప్రజాస్వామ్యాన్ని బలోపే తం చేసేలా ఎన్నికల్లో భాగస్వా ములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మం కెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, నల్లగొండ మున్సి పల్ మాజీ చైర్మన్ మందడి సైది రెడ్డి, కార్పొరేటర్ మారగోని భ వాని గణేష్, రావుల శ్రీనివాస రె డ్డి, కన్నారావు, పెండం ధనంజ య, గంజి రాజేందర్, బొమ్మర బోయిన నాగార్జున, రాపోలు వెం కటేశ్వర్లు, గాదె వివేక్ రెడ్డి తది త ర నాయకులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదుపై యువతలో ఆసక్తి పెరుగుతోం దని, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు చేసుకోవడం కీ లకమని నాయకులు పేర్కొన్నా రు.

తెలంగాణలో రైస్ మిల్లర్లపై సీఐడీ ఉక్కుపాదం

రాష్ట్రవ్యా ప్తంగా 150 చోట్ల సోదాలు, సు మారు150 మంది మిల్లర్లు అరెస్ట యినట్లు సమాచారం ?

ఎఫ్‌సీఐకి బియ్యం సరఫరాలో అక్రమాల ఆరోపణలు

రూ.300 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రచారం

ఎన్నికల వేళ ములుగులోనూ కలకలం



ప్రజా దీవెన, హైదరాబాద్: తెలంగాణలో రైస్ మిల్లర్లపై సీ ఐడీ అధికారులు భారీ స్థాయిలో కొరడా ఝళిపించారు. భారత ఆ హార సంస్థ (ఎఫ్‌సీఐ)కు బియ్యం సరఫరా చేసే క్రమంలో అక్రమా లు జరిగాయన్న ఆరోపణల నేప థ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాం తాల్లో విస్తృతంగా తనిఖీలు చే పట్టారు. ఈ దాడుల్లో సుమారు 150 మంది మిల్లర్లను అదుపు లోకి తీసుకున్నట్లు సమాచారం వెలువడటంతో బియ్యం మిల్లింగ్ రంగంలో తీవ్ర కలకలం రేగింది. కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట పట్టణంలో ఉన్న లక్ష్మీ వెంకటర మణ మిల్లు, లక్ష్మీ సాయి ఇండ స్ట్రీస్, రాధాకృష్ణ మిల్లులపై సీఐ డీ అధికారులు దాడులు నిర్వ హించినట్లు సమాచారం. ఈ మి ల్లులకు సంబంధించి వొల్లాల మ ల్లికార్జున్, యాంసాని సంపత్, లెంకలపల్లి మధులను అదుపు లోకి తీసుకుని కరీంనగర్‌లోని సీ ఐడీ కార్యాల యానికి తరలించిన ట్లు తెలుస్తోంది. హుజూరాబా ద్ లో మరో మిల్లు యజమానిని కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఎఫ్‌సీఐకి లెవీ కింద సరఫరా చే యాల్సిన గ్రేడ్-ఏ రకం బియ్యం విషయంలో అవకతవకలు జరి గాయన్న ఆరోపణలపై ఈ చర్య లు చేపట్టినట్లు తెలుస్తోంది. అ యితే అరెస్టుల సంఖ్య, కేసుల పూర్తి వివరాలపై అధికారిక ప్రక టన వెలువడాల్సి ఉంది.సన్న వడ్లకు బదులుగా దొడ్డు బియ్యం సరఫరా చేశారన్న ఆరోపణలుఈ వ్యవహారంలో ప్రధానంగా వినిపి స్తున్నాయి. ఈ అక్రమాల వల్ల పౌ ర సరఫరాల శాఖకు సుమారు రూ.300 కోట్ల మేర నష్టం వాటిల్లి నట్లు గతంలో ప్రచురితమైన కథ నాలు పేర్కొన్నాయి. ఈ ఆరోప ణలపై దర్యాప్తు సంస్థలు లోతు గా విచారణ చేపడుతున్నట్లు స మాచారం.ఇప్పటివరకు సంబం ధిత శాఖల అధికారులు తనిఖీ లు నిర్వహించగా, తాజాగా సీఐ డీ రంగంలోకి దిగడం రాష్ట్రవ్యా ప్తంగా చర్చనీ యాంశంగా మారిం ది. అయితే ఆరోపణలు నిరూపి తమయ్యే వరకు సంబంధిత వ్య క్తులను దోషులుగా పరిగణించ లేం.

ములుగులో ఎన్నికల వేళ కలక లం

ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అ సోసియేషన్ ఎన్నికలు జరగ ను న్న వేళ ఆ సంఘం అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌ను సీఐడీ అధికారు లు అదుపులోకి తీసుకున్నట్లు స మాచారం. ఎన్నికలకు కొన్ని గం టల ముందు ఈ పరిణామం చో టుచేసుకోవడంతో మిల్లర్లలో చ ర్చ మొదలైంది. అరెస్టులకు సం బంధించిన కారణాలు, దర్యాప్తు వివరాలపై స్పష్టత ఇవ్వాలని ప లువురు మిల్లర్లు కోరుతున్నట్లు తెలుస్తోంది.

మిల్లింగ్ రంగంలో ఉత్కంఠ

రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లులపై సీఐడీ తనిఖీలు, మిల్లర్లను అ దుపులోకి తీసుకుంటున్నారన్న వార్తలతో మిగతా మిల్లర్లలో ఆం దోళన నెలకొంది. ఈ వ్యవహారం లో ఇంకా ఎవరెవరి పాత్ర వెలు గులోకి వస్తుంది? ప్రభుత్వానికి జరిగినట్లు ఆరోపిస్తున్న నష్టంపై దర్యాప్తులో ఎలాంటి వివరాలు బయటపడతాయి? అన్న అంశా లపై ఉత్కంఠ కొనసాగుతోంది.

'ఎల్ నినో'పై బీఆర్ఎస్ రాజకీయాలు అర్థరహితం

తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



ప్రజా దీవెన, యాదగిరిగుట్ట : 'ఎల్ నినో' పై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న రాజకీయాలు అర్థరహితమని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మండిపడ్డారు. 'ఎల్ నినో' ప్రభావం వల్ల ఎదురవుతున్న ప్రకృతి విపత్తుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించాలని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకుల వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎల్ నినో ప్రభావం కేవలం తెలంగాణకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా, ప్రపంచ దేశాలలోనూ ఉందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, కేవలం రాష్ట్రంలోనే ఈ పరిస్థితి ఉన్నట్లు, ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదన్న రీతిలో బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ప్రకృతి వైపరీత్యాల వేళ అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి గట్టెక్కడానికి ప్రజలు విద్యుత్తును, నీటిని పొదుపుగా వాడుకుంటూ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సమర్థవంతంగా సాగాలని, స్వామివారి కృపతో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగానికి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రార్థించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, జనగామ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, స్టేట్ జనరల్ సెక్రెటరీ రజిత, మహిళా నాయకులు సుధారాణి, లత, ఝాన్సీ, మమత, కవిత తదితరులు ఉన్నారు.

కేంద్రం నిధుల కేటాయింపులో ఎలాంటి వివక్ష లేదు

కరువు నివారణకు దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం

హర్యానా మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ



ప్రజా దీవెన, యాదగిరిగుట్ట : రాష్ట్రానికి నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదని హర్యానా మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ తెలిపారు. ఆదివారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు, కరువు పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపుపై పలు కీలక అంశాలను వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాలు లేకపోవడం వల్ల కరువు పరిస్థితులు ఎదు-రవుతున్నాయని, దీనికి ప్రధాన కారణం పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమేనని ఆయన పేర్కొన్నారు. చెట్లు నరకడం ఆపి, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలిక ఫలితాలు సాధించవచ్చని, భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం, తగినంత నిధులు విడుదల చేయకపోవడం వల్లే సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన విమర్శించారు. సమావేశాలు, సబ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సరైన ఫలితం కనిపించడం లేదని, తక్షణమే ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.



కేంద్ర నిధులపై వివక్ష ఆరోపణలు అవాస్తవం

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందన్న విమర్శలను బండారు దత్తాత్రేయ తీవ్రంగా ఖండించారు. కేంద్ర నిధుల పంపిణీ అనేది ఫైనాన్స్ కమిషన్, నీతి ఆయోగ్ వంటి రాజ్యాంగబద్ధమైన వ్యవస్థల కొలమానాలు, జనాభా ప్రాతిపదికన మాత్రమే జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర పాలనా వ్యవస్థలన్నీ పూర్తి పారదర్శకంగా, నిష్పాక్షికంగా పనిచేస్తున్నాయని, ఇందులో వివక్షకు ఏమాత్రం తావు లేదని స్పష్టం చేశారు.

బయటి ఆహారం ఎక్కువగా తింటున్నారా.. అయితే జాగ్రత్త..



వర్షాకాలంలో జీర్ణాశయ, పేగుల ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం గణనీయంగా పెరుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ కాలంలో అతిసారం, వాంతులు, కడుపు నొప్పి, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలతో ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వర్షాల కారణంగా తాగునీటి వనరులు కలుషితమవడం, బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు వేగంగా వ్యాప్తి చెందేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడటం ఇందుకు ప్రధాన కారణాలుగా ఉంటాయి.వ ర్షాకాలంలో అధిక తేమ, తడి వాతావరణం కారణంగా సూక్ష్మజీవులు వేగంగా వృద్ధి చెందుతాయి. భారీ వర్షాల సమయంలో మురుగునీరు తాగునీటిలో కలిసిపోవడం వల్ల జీర్ణాశయ సంబంధిత ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ ఇన్‌ఫెక్షన్లకు ఎక్కువగా గురవుతారు. వర్షాకాలంలో ఆహారం సులభంగా కలుషితమవుతుంది. సరిగా నిల్వ చేయని ఆహారం, పూర్తిగా ఉడకని పదార్థాలు లేదా అపరిశు భ్ర పరిస్థితుల్లో తయారైన ఆహారంలో బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది.

బయటి ఆహారంతో ముప్పు..

రోడ్ల పక్కన అపరిశుభ్రంగా విక్రయించే ఆహారం, ముందే కోసి బహిరంగంగా ఉంచిన పండ్లు, శుభ్రంగా కడగని పచ్చి కూరగాయలు, సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయని పాల ఉ త్పత్తులు ఈ కాలంలో కలుషితమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వర్షాల సమయంలో నిల్వ నీరు, పారిశుద్ధ్య లోపాలు, రద్దీ ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం కూడా ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తికి దోహదం చేస్తాయి. ముఖ్యంగా వర్షపు నీటికి గురయ్యే స్ట్రీట్ ఫుడ్‌పై ఈగలు, దుమ్ము, కలుషిత నీటి ప్రభావం ఎక్కువగా ఉండటంతో వాటిని తీసుకోవడం ప్రమాదకరం. పేగు ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు తరచూ విరేచనాలు, వికారం, వాంతులు, కడుపు నొప్పి లేదా మంట, ఉబ్బరం, అజీర్ణం, జ్వరం, ఆకలి తగ్గడం, నీరసం, డీహైడ్రేషన్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు రెండు రోజులకుపైగా కొనసాగినా, తీవ్ర డీహైడ్రేషన్, మలంలో రక్తం లేదా అధిక జ్వరం ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలి.

తెలియని చోట్ల నీళ్లను తాగొద్దు..

వర్షాకాలంలో తాగునీటి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఫిల్టర్ చేసిన, మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటినే తాగాలి. వరదలు లేదా నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో తెలియని వనరుల నుంచి నీరు తాగకూడదు. చేతుల పరిశుభ్రత కూడా అత్యంత కీలకం. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, బయట నుంచి ఇంటికి వచ్చిన వెంటనే సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక ఇన్‌ఫెక్షన్లను నివారించవచ్చు. వర్షాకాలంలో స్ట్రీట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. బయట బహిరంగంగా ఉ ంచిన, ముందే కోసిన లేదా మూత లేకుండా విక్రయించే ఆహారాన్ని తినకూడదు. వీలైనంత వరకు తాజాగా వండిన వేడి ఆహారాన్నే తీసుకోవడం సురక్షితం.

బయటి ఆహారాన్ని నివారించాలి..

పండ్లు, కూరగాయలను శుభ్రమైన నీటితో బాగా కడిగి తినాలి. సాధ్యమైనంత వరకు పండ్ల తొక్క తీసి తినడం మంచిది. తేమ ఎక్కువగా ఉండే ఈ కాలంలో ఆహారం త్వరగా పాడవుతుంది. అందువల్ల ఎక్కువసేపు బయట ఉంచిన ఆహారం లేదా వండిన తరువాత చాలా సేపు నిల్వ ఉంచిన వంటకాలను తినకుండా, తాజాగా వండిన ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, మాంసాహార పదార్థాలు, వండిన ఆహారం వంటి త్వరగా పాడయ్యే పదార్థాలను వెంటనే ఫ్రిజ్‌లో నిల్వ చేయాలి. సరైన నిల్వ విధానం బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుని ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీంతో రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. ముఖ్యంగా విరేచనాలు ఉన్నప్పుడు శరీరంలో నీటి లోపం రాకుండా తగినంత ద్రవాలు తీసుకోవడం ఎంతో అవసరం. ఈ సీజన్‌లో ముఖ్యంగా బయట ఆహారాన్ని నివారించడం వల్ల అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

నేడు యాదగిరిగుట్టలో 'శరత్ పూర్ణిమ' వేడుకలు

సోమవారం రాత్రి 7 నుండి నివేదన వరకు వేడుకలు

ప్రజా దీవెన, యాదగిరిగుట్ట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో సోమవారం శరత్ పూర్ణిమ వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన ఈవో భవానీ శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి 7 గంటల నుంచి నివేదన వరకు ఆలయ ప్రాంగణంలోని అద్దాల మండపంలో ఈ విశేష పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరంలో వచ్చే పౌర్ణమిలలో ఆశ్వయుజ మాస పౌర్ణమి అత్యంత పవిత్రమైనదని ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు పేర్కొన్నారు. రాత్రి వేళ చంద్రుడు షోడశ కళలతో సంపూర్ణంగా ప్రకాశిస్తూ దివ్య కిరణాలను భూమిపై ప్రసరింపజేస్తాడని, ఈ కిరణాలలో విశేషమైన అమృత తత్వం దాగి ఉ ంటుందని తెలిపారు. శరత్ పౌర్ణమి పురస్కరించుకుని అద్దాల మండపంలో జరిగే ప్రత్యేక పూజలలో స్వామివారి దివ్య మంగళ రూపాన్ని భక్తులు దర్శించుకోవచ్చని, ఈ విశేష వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి లక్ష్మీనరసింహస్వామి కృపాకటాక్షాలను పొందాలని ఈవో భవానీ శంకర్ కోరారు

ప్రమాదాల నివారణకు అండర్‌పాస్‌లు నిర్మించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



ప్రజా దీవెన, యాదగిరిగుట్ట : హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తక్షణమే అండర్‌పాస్ రోడ్లు నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు స్టేజీ వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నకందుకూరు, పెద్దకందుకూరు, బాహుపేట, రామాజీపేట గ్రామాల ప్రజలు జాతీయ రహదారి దాటే క్రమంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ప్రమాదాల కారణంగా ఇప్పటికే ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆయా గ్రామాల స్టేజీల వద్ద తక్షణమే అండర్‌పాస్‌లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ధర్మారెడ్డిగూడెం సర్పంచ్ కొల్లూరి రాజయ్య, సీపీఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య తదితరులు ఉన్నారు.

భారత స్పిన్నర్ల ధాటికి జింబాబ్వే విలవిల

మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్ విజయం





జింబాబ్వేతో జరిగిన రెండో వన్డేలో భారత మహిళల జట్టు అద్భుత ప్రదర్శనను కొనసాగించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (126), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (106లి) అద్భుత శతకాలతో చెలరేగడం, ఆ తర్వాత బౌలర్లు రాణించడంతో భారత్ 121 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. వడోదర వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ స్మృతి మంధాన (0), షఫాలీ వర్మ (8) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో 19 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన ప్రతీక రావల్ (61)తో కలిసి హర్మన్‌ప్రీత్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. ఆ తర్వాత దీప్తి శర్మ జత కలవడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. హర్మన్‌ప్రీత్, దీప్తి శర్మలు జింబాబ్వే బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి శతకాలతో కదం తొక్కారు. దీంతో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 328 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. 329 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేకు మంచి ఆరంభమే లభించింది. 20 ఓవర్లు ముగిసేసరికి ఒక వికెట్ నష్టానికి 104 పరుగులు చేసి పోరాడే సంకేతాలు ఇచ్చింది. ముపచిక్వా (49), తిరిపానో (46) రాణించారు. అయితే, ఆ తర్వాత భారత స్పిన్నర్లు విజృంభించారు. స్పిన్ త్రయం వైష్ణవి శర్మ, దీప్తి శర్మ, శ్రీ చరణి ధాటికి జింబాబ్వే బ్యాటర్లు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయారు. వైష్ణవి శర్మ 4 వికెట్లతో చెలరేగగా, బ్యాటింగ్‌లో సెంచరీతో మెరిసిన దీప్తి శర్మ బౌలింగ్‌లోనూ 3 వికెట్లు పడగొట్టి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. దీంతో జింబాబ్వే జట్టు 48.5 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌట్ అయింది.

డిసెంబర్‌లో తేల్చేస్తా.. ఐపీఎల్ రీఎంట్రీపై మౌనం వీడిన ధోనీ



భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ.. తన ఐపీఎల్ భవిష్యత్తుపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించే ప్రయత్నం చేశాడు. పిక్క కండరాల గాయం కారణంగా 2026 ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరమైన ధోనీ, తన రీఎంట్రీపై తొలిసారిగా స్పందించాడు. తన ఫిట్‌నెస్‌పై డిసెంబర్ లోపు ఒక స్పష్టత వచ్చాక, ఐపీఎల్‌లో కొనసాగడంపై తుది నిర్ణయం తీసుకుంటానని వెల్లడించాడు. బెంగళూరులో జరిగిన ఓ ఆరోగ్య కార్యక్రమానికి హాజరైన ధోనీని.. మరో సీజన్ ఆడే అవకాశం ఉందా? అని ప్రశ్నించగా.. "డాక్టర్, నేను ముందుగా అన్ని పరీక్షలు చేయించుకోవాలి. మీరు నాకు పూర్తి నివేదిక ఇవ్వాలి. ఆ తర్వాత, డిసెంబర్ లోపు మరో సీజన్ ఆడేంత బలంగా నేను ఉన్నానో లేదో చూసుకోవాలి" అని అన్నాడు. అంతటితో ఆగకుండా, "ఒకవేళ నేను ఆడలేకపోయే పరిస్థితి వస్తే, ఈ పాత వింటేజ్ వాహనం రోడ్డుపై సరిగ్గా నడిచేలా చూడాల్సిన బాధ్యత మీదే (వైద్యులదే). కాబట్టి ఒత్తిడంతా వారిపైనే ఉంది" అని చమత్కరించాడు. 2027 ఐపీఎల్ నాటికి దాదాపు 46 ఏళ్లకు చేరువకానున్న ధోనీ, తన కెరీర్‌లో 278 ఐపీఎల్ మ్యాచ్‌లలో 38.30 సగటుతో 5,439 పరుగులు సాధించాడు. అతడి సారథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. అయితే, గత రెండు సీజన్లలో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో సీఎస్‌కే ప్రదర్శన నిరాశపరిచింది. 2025లో చివరి స్థానంలో నిలవగా, 2026లో ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ నేపథ్యంలో, ధోనీ ఫిట్‌గా ఉంటే కచ్చితంగా జట్టులో కొనసాగాలని సీఎస్‌కే యాజమాన్యం కూడా ఆశిస్తోంది. డిసెంబర్‌లో మహీ తీసుకోబోయే నిర్ణయం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

మహిళల టీ20 ప్రపంచ కప్ కోసం పాక్ భారీ ప్రతిపాదన



2028లో జరగనున్న మహిళల టీ20 ప్రపంచకప్‌కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే, ఇరు దేశాల మధ్య ఉన్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత జట్టు ఆడే మ్యాచ్‌లను తటస్థ వేదిక అయిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌ను 'హైబ్రిడ్ మోడల్' పద్ధతిలో నిర్వహించాలని ఐసీసీ శుక్రవారం ప్రకటించింది. సెప్టెంబర్ 7 నుంచి అక్టోబర్ 1 వరకు జరగనున్న ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొంటాయి. ఇటీవల 2025లో జరిగిన పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీని కూడా ఇదే హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించిన సంగతి తెలిసిందే. అప్పుడు కూడా పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వగా.. భారత జట్టు తన మ్యాచ్‌లన్నీ యూఏఈలోనే ఆడింది. దుబాయ్‌లో జరిగిన ఫైనల్‌లో విజేతగా నిలిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలోని 15 మ్యాచ్‌లలో 10 మ్యాచ్‌లకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇచ్చింది. ఇప్పుడు మహిళల టీ20 ప్రపంచకప్‌కు కూడా అదే ఫార్ములాను అనుసరించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) భావిస్తోంది. ఈ విషయంపై పీసీబీ వర్గాలు మాట్లాడుతూ.. మహిళల టీ20 ప్రపంచకప్ నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని, ఛాంపియన్స్ ట్రోఫీ తరహాలోనే ఈ టోర్నీని కూడా విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశాయి. "భారత జట్టు ప్రమేయం లేని గ్రూప్ మ్యాచ్‌లు, నాకౌట్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని పీసీబీ అధికారి ఒకరు తెలిపారు. పాకిస్థాన్, దుబాయ్ మధ్య ప్రయాణ దూరం తక్కువగా ఉండటం, లాజిస్టిక్స్ ఖర్చులు కూడా తగ్గడం వల్ల యూఏఈనే తటస్థ వేదికగా ఎంచుకోవడం ఉత్తమమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లలో ఒకటైన భారత్, ఈ టోర్నీలో నాకౌట్ దశకు చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ భారత జట్టు ఫైనల్‌కు చేరితే, ఆ మ్యాచ్ యూఏఈలోనే జరుగుతుంది. ఒకవేళ భారత్ ఫైనల్‌కు అర్హత సాధించకపోతే, తుదిపోరుకు లాహోర్ నగరం ఆతిథ్యం ఇస్తుందని పీసీబీ వర్గాలు స్పష్టం చేశాయి. ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వడం ద్వారా పాకిస్థాన్‌కు హోస్టింగ్ ఫీజుతో పాటు టోర్నీ నిర్వహణ ఖర్చులకు నిధులు లభిస్తాయి. ఈ మెగా టోర్నీ నిర్వహణతో దేశంలో మహిళల క్రికెట్‌కు మరింత ఆదరణ లభిస్తుందని పీసీబీ ఆశిస్తోంది.



మెరుపు ఇన్నింగ్స్‌తో తిలక్ అదరగొట్టాడు..

అతనికి ఆ ఫార్మాట్‌లో కూడా అవకాశం ఇవ్వాలి: మాజీ కెప్టెన్ అజారుద్దీన్

న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో అద్భుత ప్రదర్శనతో జట్టును గెలిపించిన యువ సంచలనం తిలక్ వర్మపై టీమిండియా మాజీ కెప్టెన్, తెలంగాణ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ప్రశంసల వర్షం కురిపించారు. తిలక్ కేవలం పొట్టి ఫార్మాట్‌కే పరిమితం కాకుండా, టెస్టు క్రికెట్‌లోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఒత్తిడిలో తిలక్ చూపిన పరిణతిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. న్యూజిలాండ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఒక దశలో భారత జట్టు ఓటమి అంచున నిలిచింది. కేవలం 70 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ, నితీశ్ రెడ్డితో కలిసి అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. ముఖ్యంగా తిలక్ తన ఇన్నింగ్స్‌ను ఎంతో పరిణతితో నిర్మించాడు. ఆరంభంలో వికెట్ల పతనాన్ని అడ్డుకునేందుకు నెమ్మదిగా ఆడి, క్రీజులో కుదురుకున్న తర్వాత తన అసలు స్వరూపం చూపించాడు. 17 ఓవర్లు ముగిసేసరికి 13 బంతుల్లో 17 పరుగులు మాత్రమే చేసిన అతను, ఆ తర్వాత గేర్ మార్చాడు. చివరి ఓవర్లలో బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 26 బంతుల్లోనే 51 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికి నితీశ్ రెడ్డి (13 బంతుల్లో 26 నాటౌట్) చక్కటి సహకారం అందించడంతో భారత్ థ్రిల్లింగ్ విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్ అనంతరం న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐతో మాట్లాడుతూ అజారుద్దీన్, తిలక్ ఆటతీరుపై సంతోషం వ్యక్తం చేశారు. "తిలక్ వర్మ ఒక అద్భుతమైన ఆటగాడు. అతను టెస్టు క్రికెట్ ఆడే అవకాశం రావాలని నేను ప్రార్థిస్తున్నాను. నా దృష్టిలో టెస్టు క్రికెట్టే అసలైన ఫార్మాట్. తిలక్ అందులోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని ఆశిస్తున్నాను. టీ20ల్లో ఇప్పటికే తన సత్తా చాటుతున్నాడు. ఈ రోజు భారత్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు" అని అజారుద్దీన్ వివరించారు. క్రికెట్ అనేది ఒక జట్టు ఆట అని, ఈ విజయానికి జట్టు మొత్తం అభినందనలకు అర్హులని అజారుద్దీన్ పేర్కొన్నారు. టీమిండియాకు అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. తొలి టీ20లో విఫలమైనప్పటికీ, రెండో మ్యాచ్‌లో ఒత్తిడిలో చూపిన ప్రదర్శనతో తిలక్ వర్మ విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నాడు.



టీమిండియాలో ఆడిన ఆనందం నిలవలేదు: మాజీ స్పిన్నర్ ఆవేదన

టీమిండియా మాజీ స్పిన్నర్ అమిత్ మిశ్రా తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న తీవ్ర మానసిక ఒత్తిడి గురించి సంచలన విషయాలను వెల్లడించాడు. భారత జట్టులో స్థానం కోల్పోయిన అనంతరం దాదాపు 18 నెలల పాటు తాను తీవ్ర కుంగుబాటుకు (డిప్రెషన్) లోనయ్యానని ఆయన తెలిపాడు. ప్రముఖ వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రాతో జరిగిన ఒక ఇంటర్వ్యూలో మిశ్రా ఈ విషయాలను పంచుకున్నాడు. "భారత జట్టుకు ఆడిన సంతోషం నాకు ఎంతో కాలం నిలవలేదు. జట్టులో చోటు కోల్పోవడంతో నా కెరీర్ సందిగ్ధంలో పడింది. నేనేం తప్పు చేశానా? అని నన్ను నేనే ప్రశ్నించుకునేవాడిని. ఆ బాధను పంచుకోవడానికి నాకు ఎవరూ ఉండేవారు కాదు. నా పరిస్థితి చూసి కుటుంబ సభ్యులు ఆందోళన చెందకూడదనే ఉద్దేశంతో వారితో కూడా ఈ విషయాలు చెప్పలేదు. నా జీవితంలోనే అది అత్యంత కష్టమైన కాలం" అని మిశ్రా ఆవేదన వ్యక్తం చేశాడు. జాతీయ జట్టు నుంచి తొలగించిన తర్వాత, కనీసం దులీప్ ట్రోఫీ లేదా ఇండియా-ఏ జట్లలో కూడా తనకు అవకాశం దక్కలేదని మిశ్రా గుర్తుచేసుకున్నాడు. ఒక సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని, ఒక సెలక్టర్ 'నువ్వు సరిగా ఆడటం లేదు' అని నేరుగా తన ముఖం మీదే చెప్పారని వివరించాడు. ఆ తర్వాతే తాను కేవలం జాతీయ జట్టు గురించే ఆలోచిస్తూ దేశవాళీ క్రికెట్‌ను విస్మరించానని గ్రహించినట్లు పేర్కొన్నాడు. తదనంతరం బ్యాటింగ్‌పై కూడా దృష్టి సారించి తిరిగి దులీప్ ట్రోఫీలో చోటు సంపాదించానని తెలిపాడు. తనకు ఎలాంటి 'గాడ్‌ఫాదర్' లేనందున, ప్రతిసారీ అత్యుత్తమ ప్రదర్శనతోనే తనను తాను నిరూపించుకోవాల్సి వచ్చిందని స్పష్టం చేశాడు. మిశ్రా ఇటీవల ఐపీఎల్ 2027 కోసం ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమితుడైన విషయం తెలిసిందే.



బాలయ్యతో మెగాస్టార్ ముచ్చట్లు.. మల్టీస్టారర్ కాంబో సాధ్యమేనా?

డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగాన్ని తనదైన శైలిలో ఏలుతున్న టాక్ షో –అన్‌స్టాపబుల్ విత్ చీదీఖ–. నటసింహ బాలకృష్ణ హోస్ట్‌గా ఆహా ప్లాట్‌ఫామ్‌పై సాగుతున్న టాక్ షో ఇప్పటికే నాలుగు విజయవంతమైన సీజన్లను పూర్తి చేసుకుంది. తాజాగా ఐదో సీజన్ ప్రారంభానికి సిద్ధమవుతోంది. అయితే ఈ కొత్త సీజన్ మొదటి ఎపిసోడ్‌లోనే టాలీవుడ్ చరిత్రలోనే అతిపెద్ద సంచలనానికి తెర తీస్తుంది. –అన్‌స్టాపబుల్ సీజన్ 5– ప్రారంభ ఎపిసోడ్‌కు గెస్ట్‌గా మెగాస్టార్ చిరంజీవి రాబోతున్నారనే వార్త సోషల్ మీడియాను ఊపేస్తోంది. టాలీవుడ్‌ను దశాబ్దాలుగా ఏలుతున్న ఇద్దరు దిగ్గజ నటులు ఒకే వేదికపైకి రావడం అంటే అభిమా నులకు పండగనే చెప్పాలి. ఈ క్రేజీ ఎపిసోడ్‌కు సంబంధించిన షూట్ కోసం రచయిత, దర్శకుడు బివిఎస్ రవి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని.. మంగళవారమే షూటింగ్ జరగనుందని తెలుస్తుంది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో బాలకృష్ణ– చిరంజీవిల కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎనభైల కాలం నుండి బాక్సాఫీస్ వద్ద పోటీపడుతూనే వ్యక్తిగతంగా ఎంతో ఆప్యాయంగా ఉండే ఇద్దరు బిగ్ స్టార్స్ ఒకే టాక్ షోలో ముచ్చటించడం రికార్డులను తిరగరాయడం ఖాయం. దీంతో ఎపిసోడ్ ఎప్పుడు స్ట్రీమింగ్ అవుతుందా? అని ఇరు హీరోల అభిమానులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు బాలయ్య–చిరంజీవి కాంబినేషన్‌లో సినిమా రావడంపై ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. గతంలో బోయపాటి శ్రీనుతో పాటు తమిళ దర్శకుడు నెల్సన్ లాంటి వారి పేర్లు మల్టీస్టారర్ ప్రాజెక్ట్ కోసం వినిపించాయి. స్వయంగా దర్శకులు కూడా కథ సిద్ధం చేస్తున్నామని చెప్పిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఇద్దరినీ ఒకే సినిమాలో భాగం చేయడం.. ఆ స్థాయి అంచనాలను అందుకోవడం ఆషామాషీ వ్యవహారం కాదన్నది విశ్లేషకుల అభిప్రాయం. వెండితెరపై ఇద్దరు దిగ్గజాల మల్టీస్టారర్ సినిమా కార్యరూపం దాల్చుతుందా లేదా అనేది పక్కన పెడితే –అన్‌స్టాపబుల్ 5– టాక్ షో ద్వారా ఇద్దరు ఒకే స్క్రీన్‌పై కనిపించ బోతున్నారనే వార్త మాత్రం అభిమానుల్లో జోష్ ఇస్తోంది. మంగళవారం జరిగే షూటింగ్ అనంతరం ఎపిసోడ్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన లేదా ప్రోమో వస్తే క్రేజ్ రెట్టింపు అవ్వడం ఖాయం.

సంస్కృతి గురించి మాట్లాడేవారే నా ఫ్యామిలీని బూతులు తిట్టారు!

బాలీవుడ్ నటి కృతిసనన్ రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా నటించిన ఆభరణాల ప్రకటన పెద్ద వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆ యాడ్‌లో అమ్మడు ధరించిన దుస్తులపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో నెటిజన్ల నుంచి ఎదురైన ట్రోల్స్, మహిళలపై జరుగుతున్న విమర్శల గురించి కృతిసనన్ తొలిసారిగా స్పందించారు. తన కుటుంబ సభ్యులపై కూడా దారుణమైన పదజాలంతో దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నటి కరీనా కపూర్ నిర్వహిస్తున్న -వాట్ ఉమెన్ వాంట్- టాక్ షోలో పాల్గొన్న కృతిసనన్ ఈ వివాదంపై తన మనసులోని మాటలను పంచుకున్నారు. సాధారణంగా తాను ఇలాంటి విషయాలపై స్పందించనని.. కానీ ఇది కేవలం తన ఒక్కదానికి సంబంధించిన సమస్య కాదని.. సమాజంలో మహిళలను ప్రతి చిన్న విషయానికి ఎలా పరిశీలిస్తారో? చెప్పే పెద్ద సమస్య అన్నారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలనే దానిపై నిత్యం ఎందుకు తనిఖీలు చేస్తారని ప్రశ్నించారు. ఈ వివాదం సమయంలో కొందరు వ్యక్తుల సంస్కృతి, సాంప్రదాయాల గురించి గొప్పలు చెప్పారని కానీ అదే నోటితో తన తల్లిదండ్రులు, సోదరి సోషల్ మీడియా పోస్టులపై అత్యంత దారుణమైన, అసభ్యకరమైన భాషలో కామెంట్లు చేశారని కృతిసనన్ వాపోయారు. -సంస్కృతి గురించి మాట్లాడేవారే ఇలాంటి బూతులు మాట్లాడటం విచిత్రంగా ఉంది. సెలబ్రిటీలుగా మేం సులభమైన లక్ష్యాలుగా మారుతున్నాం. మేమూ మనుషులమే. ఇలాంటి ట్రోల్స్ మాకూ బాధ కలిగిస్తాయి- అని భావోద్వేగానికి లోనయ్యారు.






రష్మికకు జావేద్ అఖ్తర్ మద్దతు..

తమిళ నటిగా పేర్కొనడంతో కొత్త చర్చ!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారారు. ఈసారి ఆమె నటన గురించి కాకుండా, హిందీ ఉచ్చారణ, భాషా యాస చుట్టూ చర్చ జరుగుతోంది. హిందీ మాట్లాడేటప్పుడు దక్షిణాది యాస ఉందంటూ రష్మికను విమర్శించే వారికి ప్రముఖ రచయిత, గేయరచయిత జావేద్ అఖ్తర్ తన ఎక్స్ పోస్టుతో సమాధానమిచ్చారు. అయితే ఈ క్రమంలో ఆయన రష్మికను తమిళ నటిగా పేర్కొనడం మరో చర్చకు దారితీసింది. తన కెరీర్‌లో నటన నుంచి డైలాగ్ డెలివరీ వరకు అనేక విషయాల్లో విమర్శలు ఎదుర్కొన్నానని రష్మిక గతంలో చెప్పుకొచ్చారు. అయితే ఇలాంటి విమర్శలు తనను ఇతర భాషల సినిమాల్లో నటించకుండా ఆపలేవని ఆమె స్పష్టం చేశారు. ఒకే భాషకు, ఒకే చిత్ర పరిశ్రమకు పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా విభిన్న పాత్రల్లో నటించాలన్నదే తన లక్ష్యమని రష్మిక పలు సందర్భాల్లో వెల్లడించారు. హిందీ మాట్లాడేటప్పుడు దక్షిణాది యాస ఉండటంలో తప్పేముందని రష్మిక ప్రశ్నించినట్లు ప్రచారం జరుగుతోంది. దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తిగా తనకు ఆ యాస ఉండటం సహజమని ఆమె అభిప్రాయానికి మద్దతుగా పలువురు నిలుస్తున్నారు. ఒక భాష మాట్లాడే విధానాన్ని బట్టి వ్యక్తులను విమర్శించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జావేద్ అఖ్తర్ ఎక్స్‌లో చేసిన పోస్ట్ చర్చకు కారణమైంది. రష్మిక ఉచ్చారణను విమర్శించే వారిని ఉద్దేశించి ఆయన స్పందిస్తూ, విమర్శలు చేసేవారు తమిళం మాట్లాడి చూపించగలరా అన్న తరహాలో ప్రశ్నించినట్లు సమాచారం. భాషల విషయంలో ఒకదానిని మరొకదానికంటే గొప్పగా చూడకూడదన్న సందేశాన్ని ఆయన వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయి.

హింసను చూస్తూ పాప్ కార్న్..సమోసా ఎలా తింటారు?



విలక్షణమైన నటనతో.. వైవిధ్యమైన పాత్రలతో భారతీయ చలనచిత్ర రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిం చుకున్న నటి రాధికా ఆప్టే మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం చిత్ర పరిశ్రమను ఊపేస్తున్న భారీ యాక్షన్, హింసాత్మక సినిమాల ట్రెండ్‌పై అమ్మడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం బాక్సాఫీస్ వసూళ్ల కోసం తెరపై క్రూరత్వాన్ని ప్రదర్శించడాన్ని తప్పుబడుతూ అలాంటి వయొలెంట్ చిత్రాలకు తాను పూర్తిగా దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు సాధిస్తున్న కొన్ని మాస్ యాక్షన్ చిత్రాలలో హింస మోతాదు మరీ ఎక్కువగా ఉంటోందని రాధికా ఆందోళన వ్యక్తం చేశారు. తెరపై అంతటి భీకరమైన సీన్లు చూస్తూ ప్రేక్షకులు ప్రశాంతంగా వినోదాన్ని ఆస్వాదించడాన్ని అస్సలు ఊహించలేకపోతు న్నానని అన్నారు. -స్క్రీన్ పై ఒకరి తలను బేసిన్‌కు కొట్టి చంపడం ..ఎముకలు విరగ్గొట్టే భయంకరమైన దృశ్యాలు వస్తుంటే... థియేటర్లలో కూర్చుని జనాలు పాప్‌కార్న్, సమోసాలు ఎలా తింటారో ఇప్పటికీ అర్థం కావడం లేదని– వ్యాఖ్యానించారు. ఇలాంటి అతి హింసను వినోదంగా మార్చడం గందరగోళ పరిస్థితికి సంకేతమని అభిప్రాయపడ్డారు. సినిమాలలో విపరీతమైన రక్తం చిందించడం.. క్రూరత్వాన్ని గ్లోరిఫై చేయడం వల్ల సమాజంపై ముఖ్యంగా యువత ఆలోచనా విధానంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. వినోదం అందించే క్రమంలో సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలే తప్ప హింసనే ప్రధాన వ్యాపార సూత్రంగా మార్చుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. తన కెరీర్ ఎంపికల గురించి స్పందించింది. పాత్రల్లో వైవిధ్యం ఉన్న చిత్రాలకే ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. –నా మనస్సాక్షికి నచ్చని హింస ఆధారంగా నడిచే ఏ ప్రాజెక్ట్‌లోనూ నేను భాగం కాకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాను. ఎంతటి పెద్ద బ్యానర్ .. క్రేజీ ప్రాజెక్ట్ అయినా విపరీతమైన వయొలెన్స్ ఉన్న సినిమాలకు నో చెప్పడానికే ఇష్టపడతాను– అని రాధికా ఆప్టే వెల్లడించారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA